# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 7, జూన్ 2023 | 16 పేజీలు




# అయ్యో పాపం రైతన్న

- నెల రోజుల నుండి ధాన్యం కేంద్రాలలోనే రైతులు
- ధాన్యం విక్రయించి నెల దాటిన బ్యాంకులో డబ్బులు జమకాని వైనం
- క్వింటాలుకు 8 నుండి 10 కిలోల అధిక బరువుతో తూకం
- ధాన్యం అన్ లోడింగ్‌లో మిల్లర్ల నిర్లక్ష్యం
- మంత్రి గంగుల కమలాకర్ మాట బేఖాతర్
- ధాన్యం తరలింపులో అధికారుల నిర్లక్ష్యం
- ధాన్యం త్వరగా మిల్లులకు తరలించాలని రైతుల వేడుకోలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఎండనకా, వాననకా రైతులు శ్రమించి వరి ధాన్యం విక్రయాలకై ధాన్యం కేంద్రాలకు తరలించగా రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం, దోపిడితో గత నెల రోజుల నుండి రైతులు ధాన్యం కేంద్రాల వద్దనే నిరీక్షిస్తున్నారు.

2 లో..













# నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ఇద్దరు వ్యాపారులు అరెస్టు




కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎటువంటి లైసెన్సులు లేకుండా నకిలీ లేబుళ్ళ అంటించి నకిలీ పత్తి విత్తనాలతో రైతులను మోసం చేసే చర్యలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యాపారులను మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు, మానకొండూరు పోలీసులు అరెస్టు చేశారు.

2వ పేజీలో...



# పారిశ్రామిక రంగంలో దూసుకుపోతున్న తెలంగాణ

- పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి
- సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పారిశ్రామిక రంగంలో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుందని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గోదావరిఖనిలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలలో పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలను పెద్దపల్లి ఎంపీ, జిల్లా కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 24గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, ప్రభుత్వ పారిశ్రామిక సానుకూల విధానాలతో తెలంగాణలో అనుకూలత వాతావరణం ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో 3.36లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించి, 23లక్షల ఉపాధి అవకాశాలు కలిగాయని చెప్పారు. సులభతర వాణిజ్య నిర్వహనలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందని అన్నారు. దేశంలో వచ్చే ప్రతి 2 కొత్త ఐటి ఉద్యోగాలలో దాదాపు ఒకటి తెలంగాణ నుంచి వస్తుందని అన్నారు. 11శాతం పెట్టుబడి, నీరు, గ్యాస్ వంటి మౌళిక వసతులు కల్పించి ఆర్ఎఫ్‌సిఎల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో వచ్చే పెట్టుబడులు, వాణిజ్య సంస్థల కారణంగా ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అంతకు ముందు తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలలో కేశోరా సిమెంట్, ఆర్ఎఫ్‌సిఎల్, రైస్ మిల్లుల ప్రతినిధి సాయి కిరణ్ అనే ఔత్సాహిక వేత్త, తారాబాయి అనే మహిళా ఔత్సాహిక వేత్త ప్రభుత్వం నుంచి పారిశ్రామిక రంగంలో ఎదగడానికి అందించిన సహకారం, పెద్దపల్లి జిల్లాలో వ్యాపార రంగాలలో విస్తరణ ఆలోచనలు మొదలు అంశాలపై వారి అభిప్రాయాలను తెలిపారు. అనంతరం జిల్లాలో ఔత్సాహిక వేత్తలకు, పరిశ్రమల శాఖలో మంచి ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, ఐటి సేవలు అందిస్తున్న వారికి ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కేశోరాం సిమెంట్ ప్రతినిధి అరవింద్ కుమార్, ఆర్ఎఫ్‌సిఎల్ ప్రతినిధి, ఔత్సాహిక వేత్తలు, కార్మికులున్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ఇద్దరు వ్యాపారులు అరెస్టు

మొదటి పేజి తురువాయి..

వివరాలు ఇలా ఉన్నాయి. సుల్తానాబాద్ స్వప్న కాలనీకి చెందిన నూక రాజేశం, వరంగల్ జిల్లా మట్టెవాడకు చెందిన ఇరుకుల్ల వేద ప్రకాష్, పెద్దపల్లికి చెందిన సతీష్‌లు ఒక ముఠాగా ఏర్పడి కల్తీ పత్తి విత్తనాలతో రైతులను మోసం చేసే చర్యలకు పాల్పడుతున్నారు. వీరు గతంలో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులను విక్రయించే దుకాణాలను ఏర్పాటు చేసి నష్టపోయారు. స్వల్పకాలంలో ఎక్కువ డబ్బులను సంపాదిచాలనే ఉద్దేశంతో గతంలో పరిచయం ఉన్న రైతులను లక్ష్యంగా పెట్టుకొని అధిక దిగుబడిలో వస్తాయని ఆశ చూపుతూ గడువుతీరిన బిజి 2 పత్తి విత్తనాలను బిజి 3 విత్తనాలుగా చెబుతూ రైతులకు విక్రయించేందుకు రంగం సిద్ధం చేశారు. వీరి కదలికలపై సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ విభాగం, మానకొండూరు పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు మానకొండూరు మండల కేంద్రంలోని చెరువు వద్ద నిఘా ఉంచి టీఎస్ 03 ఈఎల్ 7185 కారులో అక్రమంగా రవాణా చేస్తున్న విత్తనాలతో వీరిని పట్టుకున్నారు. వీటి విలువ రూ.లక్ష వరకు ఉంటుందని తెలిపారు. వ్యాపారుల్లో పెద్దపల్లికి చెందిన వ్యాపారి సతీష్ పరారీలో ఉన్నాడు. పట్టుబడిన ఇద్దరు వ్యాపారులు నూక రాజేశం, ఇరుకుల్ల వేద ప్రకాష్ వద్ద నుండి అష్టలక్ష్మి లేబుళ్లు అంటించి ఉన్న 19 స్టీల్ బాక్సులు, సాయి ద్వివ్య పేరిట లేబుళ్ల అంటించి ఉన్న 31 ప్యాకెట్లు, మరో 20 ఖాళీ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అధిక దిగుబడులు వస్తాయని ఆశ చూపుతూ రైతులను మోసం చేసే చర్యలకు పాల్పడే వ్యాపారుపై చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నామని, ప్రభుత్వం రైతులు నష్టపోకుండా రక్షణ కల్పించేందుకు పటిష్ట చర్యలను తీసుకోవడం జరిగిందని, రైతులు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను కొనుగోలు చేసే సందర్భంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తు న్నామని, రైతులకు ఎక్కువ దిగుబడులు వస్తాయని ఆశ చూపి మోసాలకు పాల్పడి వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేసే చర్యలకు పాల్పడే వ్యాపారులపై అవసరమైతే పీడీ యాక్ట్‌లను కూడా అమలు చేసామతని కమీషనర్ ఎల్. సుబ్బరాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ విజయ సారధి, ఇన్స్పెక్టర్లు సృజన్‌రెడ్డి, ఎం.రవికుమార్, మానకొండూరు సిఐ రాజ్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# అయ్యో పాపం రైతన్న

మొదటి పేజి తురువాయి..

వరి ధాన్యం కేంద్రాలు ముందుగా ప్రారంభం కాక పోవడం వడగళ్లవానతో కళ్లలో ధాన్యం తడువడం మళ్లీ ధాన్యం ఆరపెట్టడం ధాన్యం మ్యాచుర్ రాక పోవడంతో ధాన్యం కేంద్రాల వద్ద రైతులు నరక యాతన అనుభవించడం ఒక ఎత్తైతే, ఇక రైస్ మిల్లర్ల లారీల లోని ధాన్యాన్ని అన్ లోడింగ్ చేయడంలో నిర్లక్ష్యం, దోపిడి చెప్పనక్కర్లేదు. జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు క్రొత్తగా ఏర్పడ్డ మరో రెండు మండలాల్లో వరి పంట ఎక్కువగా సాగు చేశారు.జిల్లాలో సాగు నీరు ఎక్కువ ఉండటంతో జిల్లాలో 3 లక్షల ఎకరాల పైన వరిపంట సాగు చేశారు.కాగా ఈ యాసంగిలో వరి పంట అగ్గితెగులు, మొగిపురుగు, మెడవిరుపు తదితర రోగాలు రావడంతో రైతులు అనేక రకాల మందులు పిచికారి చేసి కొంత మేరకు రైతుల కు వరి పంట దిగుబడి వచ్చింది.జగిత్యాల జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాష మార్చి నెల 31 న అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వరి దాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని ఆదేశించినప్పటికీ సంబందిత అధికారులు మాత్రం ఏప్రిల్ 20 తరువాతనే దాన్యం కొనుగోల్లు ప్రారంభించినారు.కాగా జిల్లాలో ఐకెపి 145, పిఎసిఎస్ 271 ద్వారా కేంద్రాలు ఏర్పాటు చేసి 63 కేంద్రాలను కొన్ని ప్రాంతాలలో కేంద్రాలు మూసి వేసినారు. కాగా దాన్యం విక్రయాలకే కేంద్రాలకు దాన్యం తెచ్చి ఒక నెల గడుస్తున్న ఇంక దాన్యం తూకం జరుగడంలేదు. కారణం హమాలీల కోరత, మద్య మద్య న వర్షాలతో దాన్యం తడువడంతో మ్యాచర్ రాక, ఎఈఓలు వచ్చి మ్యాచర్ చూడాల్సి ఉంటుంది. ఎఈఓలు రాకపోవడం, లారీలు రాక పోవడంతో దాన్యం తూకం వేయడంలేదు. తూకం వేసి ఉంచితే తరుగు పోతుందని తూకం వేయడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతే కాకుండా దాన్యం తూర్పాల తప్ప తాలు తోలగించిన ఒక బస్తా దాన్యం 40.650 కిలోలు తూకం వేయాల్సి ఉండగా ఒక బస్తా 43 నుండి 44 వరకు తూకం వేసి కొనుగోలు చేస్తున్నారు. ఇంకో వారం రోజులు తరువాత వర్షాలు పడే అవకాశం ఉన్నది కాబట్టి రైతుల అవసరాన్ని అవకాశంగా తీసుకోని ఎక్కువ తూకం వేసి దాన్యం కొనేగోలు చేస్తున్నారు. అంతే కాకుండా ఇప్పటికి బాగనే ఉన్న తూకం వేసిన దాన్యం మిల్లులకు సరపరా కావడవం లేదు. లారీలలో మిల్లులకు తరలించిన దాన్యాన్ని మిల్లర్లు అన్ లోడ్ చేసుకోవడం లేదు. తరుగు పేరుతో ఒక బస్తాకు 2 నుండి 3 కిలోలు కట్ చేస్తున్నారు. దాన్యం కేంద్రాలలో నెల రోజులనుండి కాలం గడుపుతున్నామని దాన్యాన్ని అధిక తూకం వేయకుండా కొనుగోలు చేయాలి కేంద్రాలలో క్వీంటాలుకు 8 నుండి 10 కిలోలు కట్ చేయగా రైస్ మిల్లులలో తాలు తప్ప ఉన్నదని క్వీంటాలుకు 5 నుండి 6 కిలోలు కట్ చేస్తున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతే కాకుండా సారంగాపూర్ మండలంలోని భీమ్‌రెడ్డిగూడెంలో ధాన్యం తూకం వేసిన 2 వేల సంచులు కేంద్రంలోనే ఉండగా ఇంకా 3 వేల సంచుల ధాన్యం తూకం వేయాల్సి ఉంది.అలాగే పోతారం గ్రామంలోని ఆమ్లేట్ గ్రామం గణేష్‌పల్లిలో తూకం 44 కిలోలు వేసి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన చేస్తున్నారు.జిల్లాలో ఐకెపి దాన్యం కొనుగోలు కేంద్రాలలో త్వరగా తూకం వేయడంతో పాటు కొద్ది మొత్తంలోనే అధిక తూకం వేస్తున్నారని సహకార సంఘాలు ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో అధిక తూకంతో పాటు,తూకం వేసిన ధాన్యాన్ని లారీలు తెప్పించి త్వరగా సరఫరా చేయడం లేదని,తూకం వేయడంలో జాప్యం చేస్తున్నారని వెంటనే తూకం వేసి,వర్షాలు పడకముందే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.తాలు తప్ప పట్టిన కూడ మిల్లు లో కట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతే కాకుండా ధాన్యం విక్రయించి 20 రోజుల తర్వాత ఫోన్‌కు ఓటిపి రాగా,ఓటిపిని ధాన్యం కేంద్ర నిర్వహకులకు తెలిపినాకా 18 రోజులైనా డబ్బులు బ్యాంకులో జమ కాలేదని,కొందరు రైతులు ఫైరవీలతో త్వరగా ఓటిపి కొట్టించుకొని డబ్బులు జమ చేయించుకుంటున్నారని,మరికొందరికీ నెల రోజుల దాటిన డబ్బులు జమ కావడంల లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వారం పది రోజులలో వర్షాలు పడే అవకాశం ఉన్నదని,విత్తనాలు,దుక్కి దున్నడం,ఎరువులకు,కరీఫ్ పంట పెట్టుబడికి డబ్బులు లేవని,అధిక వడ్డీకి అప్పులు తెచ్చుకునే పరిస్థితి ఉన్నదని,త్వరగా ధాన్యం విక్రయించి డబ్బులు జమ చేయాలని రైతులు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి వారం పది రోజులలో వర్షాలు పడే అవకాశం ఉన్నది కాబట్టి దాన్యం కేంద్రాలలో ఉన్న దాన్యాన్ని త్వరగా తూకం వేయించి, లారీల ద్వారా మిల్లులకు తరలించాలని ఎలాంటి కటింగ్ లేకుండా అన్ లోడింగ్ చేసే విదంగా చర్యలు తీసుకోవాని వర్షాలు ఇబ్బందులు పడక ముందే రైతులను ఆదుకోవాని రైతులు కోరుతున్నారు.

ప్రజాప్రతినిధులు,అధికారులు పరిశీలించిన ధాన్యం కేంద్రాలలో

### మారని నిర్వాహకులు.. శ్రీనివాస్, సారంగాపూర్

ధాన్యం కేంద్రాలలో అధిక తూకం వేసిన ధాన్యం సరఫరా కావడం లేదని,ధాన్యం కేంద్రాలకు ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు వచ్చి పరిశీలించి,నిబంధన ప్రకారం తూకం వేసి త్వరగా తరలించాలని చెప్పినప్పటికీ కేంద్ర నిర్వాహకులు మాత్రం ఎటువంటి మార్పులు లేకుండానే వ్యవహరిస్తున్నారన్నారు.10 రోజుల క్రితం వర్షాలు పడి తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం కేంద్రాలలో 15 రోజుల క్రితం తూకం వేసిన ధాన్యాన్ని లారీల కొరతతో ధాన్యం తరలించకపోవడం చేత గన్ని సంచుల కొరతతో మళ్లీ ధాన్యం తూకం వేయడం లేదని,దీంతో నెల రోజుల నుండి కేంద్రాలలో ఉంటున్నామని అంతే కాకుండా అధిక తూకం వేయడంతో పాటు రైస్‌మిల్లులో ధాన్యం కట్ చేస్తున్నారని ఇట్టి విషయాలను సంబంధిత జిల్లా అధికారులు స్పందించి వెంటనే తూకం వేసిన ధాన్యాన్ని తరలించాలని మిగిత ధాన్యం తూకం వేసి వర్షాలు పడక ముందే తరలించాలని పేర్కొన్నారు.

### నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు
### నొముల విక్రంరెడ్డి,రైతు కోసునూరుపల్లి



ధాన్యం కేంద్రాలు ప్రారంభించిన నాటి నుండి అలస్యం గనే తూకం రవాణ జరుగుతుంది, అకాల వర్షాలు, వడగళ్ల వానలతో కళ్లాలో ఉన్న ధాన్యం కాతడిసి రైతులు తీవ్రంగా నష్ట పోయారని, తూకంలో , రైస్ మిల్లులలో కట్టింగ్ చేయడంతో రైతులు చాల నష్ట పోతున్నారని వేంటనే సంభందిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులపై రైస్ మిల్లుల యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

గతంలో కంటే ఈ యాసంగి వరి పంట ఎక్కువగా వచ్చింది

### రామానుజాచారి,డిసిఓ జగిత్యాల జిల్లా



గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం యాసంగి పంట ధాన్యం దిగుబడి ఎక్కువగా వచ్చిందని దీంతో దాన్యం కొనుగోలు రవాణా ఆలస్యం అవుతుందని ధాన్యం సరఫరా చేయడంలో లారీలు సరిపోవడం లేదని,అందుకే కేంద్రాల వద్ద ధాన్యం బస్తాలు నిలిచిపోయి ఉంటున్నాయన్నారు. అధికారులు,మిల్లర్లు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారు.

### నేరెళ్ల భూమారెడ్డి,
### జిల్లా రైతువేదిక అధ్యక్షుడు,జగిత్యాల



ధాన్యం కేంద్రాలలో ధాన్యం తూకం వేసిన తర్వాత లారీలు రావడం లేదని,మిల్లులకు పోయిన ధాన్యాన్ని మిల్లర్లు దించుకోవడం లేదని,తప్పా తాళు పేరుతో క్వింటాళుకు ఆరు నుండి 10 కిలోల రైస్‌మిల్లర్లు కటింగ్ చేస్తున్నారని,కేంద్రాలలో 43 పైననే తూకం వేస్తున్నారని మిల్లర్లు,ప్యాక్స్,ఐకెపి,అధికారులు కుమ్మక్కు అయ్యి రైతులను మోసం చేస్తున్నారన్నారు.మంత్రి గంగుల కమలాకర్ రైతులను మోసం చేస్తే రైస్‌మిల్లులు సీజ్ చేస్తామని ఫోన్ నెంబర్ ఇచ్చాడని ఆ ఫోన్ పనిచేయడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లను కొనుగోలు కేంద్ర నిర్వాహకులపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలన్నారు.

### నెలరోజులైనా డబ్బులు జమకాలేదు.
### పంట పెట్టుబడికి డబ్బులు లేవు.
### అయిల్నేని కమలాకర్ రావు,రైతు తీగల ధర్మారం,ధర్మపురి మండలం

తీగల దర్మారంలో వరిధాన్యం విక్రయానికై ధర్మారం గ్రామంలో ఏప్రిల్ 24న వరిధాన్యం విక్రయానికి తెచ్చానని,మే 8న ధాన్యం తూకం వేశారని,94 బస్తాల దాన్యం విక్రయించానని,5 రోజుల తర్వాత ధాన్యం రైస్‌మిల్లుకు వెళ్లిందని,డబ్బుల విషయమై కేంద్ర నిర్వాహకులను సంప్రదించగా మే 24న ఓటిపి వచ్చిందని,వెంటనే వారికి ఓటిపి నెంబర్ వారికి తెలిపానని,ఇప్పటి వరకు డబ్బులు బ్యాంకులో జమ కాలేదన్నారు.డబ్బులు లేకపోవడంతో కరీఫ్ పెట్టుబడికి విత్తనాలు,ఎరువులు తెచ్చుకోవడానికి ఇబ్బందిగా ఉన్నదని అధిక వడ్డీతో అప్పు చేసే పరిస్థితి నెలకొందని వెంటనే ధాన్యం డబ్బులు బ్యాంకులో జమచేయాలని కోరుతున్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషి

## - పోలీసు మీకోసం కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి

చందుర్తి, ప్రభాతవార్త :



ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషిచేస్తామని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి అన్నారు. పోలీసు మీకోసం కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఎదురైతే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజాశ్రేయస్సు కోసం పోలీసులను నిరంతరం కృషిచేస్తారన్నారు. ముఖ్యంగా వరకట్న వేధింపులకు గురి చేయవద్దన్నారు. గ్రామంలోని అసాంఘీక కార్యక్రమాలు జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. డయల్ 100 ను సద్వినియోగం చేసుకోమన్నారు. షీ టీంపై అవగాహన కల్పించారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారన్నారు. సిఐ కిరణ్ కుమార్ పోలీసు యొక్క విధులు, సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాట ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జిల్లెల్ల రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన ఇద్దరు వివోఏలు...

## -మోసం చేశారని మిగతా వివోఏల ఆరోపణ

చందుర్తి, ప్రభాతవార్త :



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల వివోఏలు 33 రోజులుగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మండల వివోఏల సంఘం అధ్యక్షురాలు స్వరూప, ఎన్గల్ వివోఏ శేషాద్రి ఇద్దరూ విధుల్లో చేరుతున్నట్లు మంగళవారం ఐకెపి ఏపీఎం రజితకు వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల వివోఏలకు తెలవకుండా ఇద్దరూ సమ్మెకు తూట్లు పొడిచి విధుల్లో చేరడం ఎంతవరకు సమంజసం అని మండల వివోలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో చేరిన ఇద్దరూ వీవోఏలను మిగతా వివోఏలు నిలదీయడంతో మీతో పాటు సమ్మెలో పాల్గొంటామన్నారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు సమ్మె విరమించేది లేదని వివోఏలు తెలిపారు.

# చందుర్తిలో బడిబాట కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త ::



చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ బడుల గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ బడుల్లో ఫీజులు లేని నాణ్యమైన విద్యతో పాటుగా ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన, ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలంతో పాటుగా గురుకుల, నవోదయ స్థాయిలో బోధన ఇస్తామని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతి, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు చంద్రకళ, నరేష్, ముఖేష్, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఓవైపు టెక్స్‌టైల్‌లో పరిశ్రమలు మూతపడుతుంటే ప్రగతి కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం

## - వడ్ల గోదాములుగా మారుతున్న టెక్స్‌టైల్ పార్కు పరిశ్రమలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



ఓవైపు టెక్స్‌టైల్‌లో పరిశ్రమలు మూతపడుతుంటే ప్రభుత్వం ప్రగతి కార్యక్రమాలు చేపడుతుందని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ అన్నారు. తంగళపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కులో సిఐటియు పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మంత్రి కేటిఆర్ టెక్స్‌టైల్ పార్కులో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించి ఉపాధి కల్పించాలని కోరుతూ ఫ్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. అనంతరం టెక్స్‌టైల్ పార్కు ఏడీకి కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించే విధగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ, టెక్స్‌టైల్ పార్కు పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ మాట్లాడుతూ ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటిది అయిన సిరిసిల్ల టెక్స్‌టైల్ పార్కును గత 15 సంవత్సరాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్లలో ఆకలి చావులు ఆత్మహత్యల నిర్మూలనకు కార్మికులకు మెరుగైన ఉపాధితో పాటు వేతనాలు అందించాలనే ఉద్దేశ్యంతో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం పార్కులో రోజు రోజుకు పరిశ్రమలు మూతపడి యజమానులు పవర్లూమ్స్ అమ్ముకోవడం వలన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని, ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు వినతి పత్రాలు అందించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా కూడా ఇప్పటి వరకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఒక దశలో 111 పరిశ్రమలు ఉత్పత్తి కొనసాగించి దాదాపు 2 వేల మంది కార్మికులు పనిచేసిన టెక్స్‌టైల్ పార్కులో ప్రస్తుం సగం పైగా పరిశ్రమలు మూతపడి 500 మంది కార్మికులకు కూడా పనిదొరకడం లేదని, చాలా మంది యజమానులు పవర్‌లూమ్‌న్స అమ్ముకోవడం జరిగిందని కార్మికుల ఉపాధి కోసం ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కులో ప్రస్తుతం ఖాళీ పరిశ్రమలన్నింటిలో వడ్ల గోదాములు మరియు ఇతర గోదాములుగా మారుతున్నాయన్నారు. ప్రభుత్వమేమో పరిశ్రమల ప్రగతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని మరి ఇక్కడ టెక్స్‌టైల్ పార్కులో చూస్తే పరిశ్రమలు అధోగతితో మూతపడి కార్మికులు రోడ్డున పడడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా మంత్రి కేటిఆర్ టెక్స్‌టైల్ పార్కులో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించి ఇంకా నిర్మాణం పూర్తికాని, అసంపూర్తిగా నిర్మాణమై ఉన్న పరిశ్రమలన్నింటిని ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టి కారినమకులకు ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కార్మికులందరితో ఆందోళన పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ పార్కు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జెల్ల సదానందం, అక్కల శ్రీనివాస్, శుభ శేఖర్, వేణు, రాజమల్లు, నరహరి, రవి, వరప్రసాద్, మహేష్, సతీష్, ప్రభాకర్, అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా బడిబాట

వేములవాడ, ప్రభాతవార్త :




ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల పెంపే లక్ష్యంగా చేపట్టిన జయశంకర్ బడిబాట తిప్పాపూర్‌లో మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. బడబాటలో ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బన్నాజీ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన సదుపాయం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్కూల్లో అర్హులైన ఉపాధ్యాయులచే బోధనతో విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీదేవి, మహేష్, నాగరాణి, సంగీత, పట్టణ రిసోర్స్ పర్సన్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త :


వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి అనుబంధ ఆలయమైన శ్రీబద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని బారులు తీరారు. అమ్మవారికి నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్దిపోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లుసాక పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్దిపోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.



# పేద ప్రజలకు వరం కళ్యాణలక్ష్మి

## -సర్పంచ్ బైరి శ్రీవాణి

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో లబ్ధిదారులకు సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి చెక్కులను సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలకు వరం కళ్యాణలక్ష్మి అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లు నిరుపేదల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం, కార్యదర్శి సలీం, ఆర్ఐ మధు, వార్డు మెంబర్‌లు దూస మహేందర్, గొరట్యాల మాధవి, సిఏ కళ్యాణి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో విషాదం..

## - క్యూలైన్‌లో గుండెపోటుతో మహిళ మృతి

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ రాజన్న ఆలయంలో విషాదం చోటుచేసుకుంది. స్వామివారి దర్శనం కోసం వెళ్తున్న మహిళ గుండె పోటుతో కుప్పకూలింది. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం లింగాపూర్‌కు చెందిన లక్ష్మి(53) అనే మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారమే రాజన్న సన్నిధికి చేరుకుంది. అయితే సోమవారం రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో దర్శన భాగ్యం కాలేదు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లోకి వెళ్లే క్రమంలో క్యూలైన్ ముందే ఒక్కసారిగా కుప్పకూలి మృతిచెందింది. ఆలయం వద్ద ఎలాంటి ప్రాథమిక చికిత్స కేంద్రాలు లేవంటూ భక్తురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభ మయ్యాయి. మంగళవారం నుండి మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయ శాశ్వత చైర్మన్, విశాఖ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్ జెపి రావు, సర్పంచి చిలుక అంజిబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఆలయంలో పుణ్యాహవచనం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. బుధవారం ఉదయం 11.15 నిమిషాలకు వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణం జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ జెపిరావు, సర్పంచి చిలుక అంజిబాబు, కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ జువ్వాడి అనిల్‌రావు, నక్క తిరుపతిబాబు, వట్టిమల్ల రవి, నీరటి శ్రీనివాస్, డాక్టర్ శంకర్, నక్క లక్ష్మణ్, బద్దం భాస్కర్‌రెడ్డి, ముదం హన్మాండ్లు, బాణాల మల్లారెడ్డి, పుల్కం రవి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా రఘుపతిరావు నియామకం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లయన్స్ క్లబ్ రుద్రంగి మాజీ అధ్యక్షులు లయన్ గడప రఘుపతిరావు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా నియమించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సిరిసిల్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రంగి ఈ మూడు లయన్స్ క్లబ్ సేవా కార ్యక్రమాలను పర్యవేక్షిస్తూ అన్ని విషయాలలో సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత ఉన్నట్లు తెలిపారు. గత 7 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ద్వారా చేపట్టిన కార్యక్రమాలకు గుర్తింపుగా రుద్రంగి లయన్స్ క్లబ్ నుండి జోన్ చైర్మన్‌ను ఎన్నిక చేసినట్లు తెలియజేశారు. ఇట్టి నియామకం చేసిన 320జి లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ హన్మాండ్ల రాజిరెడ్డికి లయన్ గడప రఘుపతిరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రఘుపతిరావును తీపిరెడ్డి వెంకటరెడ్డి, దేవేందర్, హీరోజీ తదితరులు అభినందించారు.

## చెరువుల పండుగను వైభవంగా జరపాలి

### - ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :;;



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగను వైభవంగా జరుపుకోవాలని ఎంపీపీ పడగల మానస అన్నారు. ఈ మేరకు తంగళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. గురువారం రోజున దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అన్నారు. గ్రామంలో ఆటల, పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డీజేలు ఏర్పాటు చేసి, పోచమ్మ బోనాలు తీయాలని తెలిపారు. ఇందులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు లచ్చాలు, సూపరిండెంట్ విజేందర్‌రెడ్డి, మండల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణప్రసాద్ తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో నిర్వహించే లెక్కింపులో ఆలయ అధికారులు, సిబ్బంది, సేవా సమితి సభ్యులు లెక్కింపులో పాల్గొంటారని తెలిపారు.

## రాజన్న ఆలయంలో విషాదం..

### - క్యూలైన్‌లో గుండెపోటుతో మహిళ మృతి

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ రాజన్న ఆలయంలో విషాదం చోటుచేసుకుంది. స్వామివారి దర్శనం కోసం వెళ్తున్న మహిళ గుండె పోటుతో కుప్పకూలింది. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం లింగాపూర్‌కు చెందిన లక్ష్మి(53) అనే మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారమే రాజన్న సన్నిధికి చేరుకుంది. అయితే సోమవారం రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో దర్శన భాగ్యం కాలేదు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లోకి వెళ్లే క్రమంలో క్యూలైన్ ముందే ఒక్కసారిగా కుప్పకూలి మృతిచెందింది. ఆలయం వద్ద ఎలాంటి ప్రాథమిక చికిత్స కేంద్రాలు లేవంటూ భక్తురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు.

## ఫిష్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 8వ తేదీన మత ్స్యశాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు నిర్వహణ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు ఫిష్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక సంగీత నిలయంలో కౌన్సిలర్‌లు, పట్టణ నాయకుల సమక్షంలో పోస్టర్ విడుదల చేశారు.

## మూలవాగును సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణ మూలవాగును కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ నాయకులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలవాగు మురికి కాలువగా మారిందని ముక్కుకు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. పక్కనే చిల్డ్రన్ పార్కు ఉన్నదని చిన్న పిల్లలకు దుర్వాసన వస్తుందని ప్రభుత్వానికి ముందు చూపు లేదని, ఈ స్థలాన్ని కలెక్టర్ దీనికి సంబంధించిన అధికారులు సందర్శించి పరిశీలించాలని పైప్‌లైన్ ద్వారా మురికి నీరు దూరంపోయే విధంగా చూడాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇది పూరి ్త చేస్తామన్నారు. పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు పాలకులు దీనిని పూర్తిగా పరిష్కరించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ పిల్లల కోసం ఇంకా ముందడుగు వేస్తారని చిన్న పిల్లల ఆరోగ్యం చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముడికె చంద్రశేఖర్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్, నాగుల విష్ణుప్రసాద్, వస్తాద్ కృష్ణ, నాగుల మహేష్, వనపర్తి శంకర్, కొనకాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవంలో కథలాపూర్ వాసులు

కథలాపూర్, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లోని మహిళా సంఘ సభ్యులు తెలంగాణ పారిశ్రామిక ఉత్సవంలో పాల్గొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులచే తయారు చేసిన పలు రకాల ఉత్పత్తుల స్టాల్స్ ప్రదర్శన నిర్వహించారు. వీటిలో కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన చిగుర్ల స్వప్న, యమున మహిళ సంఘ సభ్యురాల్లు గార్మెంట్ యూనిట్ స్టాల్‌లో నైటీలు, కంప్యూటరీ ఎంబ్రాయిడీ వర్క్స్, మగ్గం వర్క్స్ సంబంధించిన వస్త్ర డిజైన్‌లు ప్రదర్శించారు. దుబ్బాక రేఖ మహిళ సంఘ సభ్యురాల్లు పిండి వంటల స్టాల్ ఏర్పాటు చేసి, అందులో చకినాలు, లడ్డులు, అరిసెలు, గారెలు వంటి పండి పదార్థాలు ప్రదర్శించారు. ఈ రెండు స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, అడిషనల్ కలెక్టర్ మంద మకరంద, ఎస్పీ భాస్కర్, ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్మెన్ దావ వసంత, డీఆర్‌డీఓ కుందారపు లక్ష్మీనారాయణలతో పాటూ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎపీయం నరహరి, సీసీలు అంజయ్య, రమేష్, అశోక్, విజయనిర్మల, వీఐఏలు పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల పెంపకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో పర్యావరణ దినోత్సవం, ఐబి కాలనీ ఫ్రెండ్‌స యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి. ఖనియెఉద్దీన్ జన్మదిన సందర్భంగా కాలనీలో 10మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని, మొక్కలు నాటడం ద్వారా కాలుష్యం తగ్గి వర్షాలు సంవృద్ధిగా పడుతాయన్నారు. తన జన్మదిన సందర్భంగా మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్రమ్, నవీన్‌కుమార్, అనీల్, పవన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో సంజయ్ పర్యటన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 3వ వార్డులోని సాయిరాంపుర కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ పర్య టించారు. పభుత్వం అంద జేస్తున్న సంక్షేమ పథకాలైన పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబా కర్‌లతో పాటూ పలు పథకాలు అందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని, కాలనీలో సీసీ రోడ్లు, డ్రైన్‌లు, మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ సాయిని రవీందర్, నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## కల్లెడ ప్యాక్స్ చైర్మన్ ఔదార్యం

### నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



నిరుపేద యువతి వివాహానికి రూ.10 వేలు ఆర్థిక చేయూతనందించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు కల్లెడ ప్యాక్స్ చైర్మన్ జోగినపల్లి సందీప్‌రావు. వివరాల్లోకి వెళితే జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన సుద్దాల భీమయ్య-రాజవ్వ దంపతుల కుమార్తె జల వివాహం త్వరలో జరగ నుంది. కాగా యువతికి తండ్రి లేకపోవడం, తల్లి రాజవ్వ సైతం అనారోగ్యంతో బాధపడడంతో కుటుంబం పరిస్థితి చూసి చలించిన చైర్మన్ సందీప్‌రావు పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలతో పాటు, 50 కెజిల బియ్యం ను తన వంతుగా కుటుంబానికి అందించి తన ఔదార్యాన్ని చాటు కున్నాడు. ఈ సందర్భంగా సందీప్ మిత్రులు, శ్రేయోభిలాషులు అభినం దించారు. ఆయన వెంట మంచాల గంగన్న, రాజేశం, గోళ్ల శ్రీను, మల్లయ్య, వార్డు మెంబర్ గాలిపెల్లి అంజిప పావని, సురేష్, వెంకటేష్, ఆనందం తదిత రులున్నారు.

## బుగ్గారం పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

*బుగ్గారం,ప్రభాతవార్త :*



బుగ్గారం పట్టణ నూతన విశ్వబ్రాహ్మణ సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను సన్మానించిన బుగ్గారం మండల కో ఆప్షన్ ఎండి అబ్దుల్ రహమాన్. అధ్యక్షుడు కొడిమ్యాల అంజన్నచారి, ఉపాధ్యాక్షులు సింహరాజుల శ్రీనివాసచారి, కోశాధికారి రేవెళ్లి రాజుచారి, జెజ్జారపు రాజుచారి, ఏళేశ్వరం ప్రశాంత్‌చారి, ఉప సలహాదారులు గొల్లపల్లి రాజుచారి, సలహాదారులు గొల్లపల్లి నాగరాజుచారి, రెవెళ్లి రమేష్‌చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం కుల సభ్యులు పాల్గొన్నారు.

## 6 కిలోల కణతిని తొలగించిన వైద్యులు

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*



పట్టణానికి చెందిన గాయత్రి ఆసుపత్రిలో మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన ఓ యువతికి వైద్యులు శస్త్ర చికిత్స చేసి కడుపులో ఉన్న 6 కిలోల కణతిని మంగళ వారం తొల గించారు. ఇట్టి శస్త్ర చికిత్స సుమారు 3గం.ల పాటు నిర్వహించి కణతిని పొట్ట నుండి బయటకు తీసి యువతిని ప్రాణపాయ స్థితి నుండి కాపాడారు. కాగా కొద్ది కాలంగా ఆ యువతి కడపునొప్పితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## విద్యార్ధుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

విద్యార్ధుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావుల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని వికెబి ఏసి ఫంక్షన్ హాల్‌లో, జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలోని విద్యార్ధులు, పదవ తరగతి పరీక్షలు 2023లో 10జిపిఏ సాధించిన 22 మంది విద్యార్ధులకు, 100 శాతం ఫలితాలు సాధించిన 29 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రతిభా అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ విద్యార్ధులను ఆణిముత్యాలుగా తయారు చేసేది ,వారి భవిష్యత్తును నిర్మించే ఉపాధ్యాయుల పాత్ర ఆమోఘం అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి విద్యార్ధులకు కసి, కృషి వుంటే ఋషి అవుతారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీంధర్



విద్యార్ధులు వారి యొక్క ప్రతిభతోనే జీవితంలో ఎదుగుతారని పేర్కొన్నారు. పిఆర్టీయుటిఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు గుర్రం చెన్నకేశవరెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు ఉపాధ్యాయులకు ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవం అనేది ఒక వినూత్న కార్యక్రమం అని అన్నారు. పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు విద్యార్ధుల యొక్క అందరి పేర్లను ఒక్కసారి చూసే నోటికి చెప్పి అందరినీ అబ్బురపర్చారు. జగిత్యాల జిల్లా డిఈవో డా.జగన్మోహన్‌రెడ్డి నాణ్య తతో కూడిని అత్యుత్తమ ఫలి తాలను, సాధించిన విద్యార్ధులను, ప్రధానో పాధ్యా యులను అభినందించారు. పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి 10 జిపిఏ సాధించిన విద్యార్ధులు భవిష్య త్తులో ఉన్నతంగా స్థిరప ుడుతారని, ఉపాధ్యా యుల ప్రమోషన్స్, ట్రాన్స్ఫర్లు ప్రభుత్వం త్వరలోనే చేపడుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎవిఎన్ రాజు, పి .చంద్ర ప్రకాష్‌రెడ్డి, బొమ్మకంటి రవి, వూటూరి మహేష్, అబ్దుల్ జమిల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పన్నాల లింగారెడ్డి, మచ్చ రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు జమున, సురేఖ, జయప్రద, పద్మ వసంత, శ్రీదేవి, దండే గంగాధర్, సత్యరాజు, మండల విద్యాధికార్లు గాయత్రి, జమున భూమయ్య, బీమయ్య, 18 మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, విద్యార్ధులు, వారి



తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెజిబివి ఉపాధ్యాయుల బదిలీలలో మ్యూచువల్

### బదిలీకి ధరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం చేయాలి

### టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కెజిబివి పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు మ్యూచువల్ బదిలీకి ధరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం చేయాలని టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు తిరుకొవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మ్యూచువల్ బదిలీలలో ఆన్‌లైన్ ద్వారా మ్యూచువల్ ధరఖాస్తు చేసుకున్న ఉపాద్యాయులకు నష్టం జరిగేలా అక్రమ బదిలీలు చేయడం జరిగింది. జిల్లాలోని కథలాపూర్ కెజిబివి పాఠశాలలోని ఇంగ్లీష్ సిఆర్టీ మ్యూచువల్ బదిలీ ద్వారా కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తికి బదిలీ చేసుకోవడం జరిగింది కానీ ట్రాయాంగిల్ ఎగ్జిస్టింగ్ బదిలీ పేరుతో పైరవీ బదిలీలు చేయడం ద్వారా మ్యూచువల్ బదిలీకి అంగీకరించిన వారికి మరోచోట పోస్టింగ్ ఇవ్వడంతో ఎంతో కాలంగా బదిలీ కోసం ఎదురుచూస్తున్న ఉపాద్యాయురాలికి అన్యాయం జరిగింది. బదిలీల్లో ట్రాయాంగిల్ మ్యూచువల్ బదిలీ అనే పదమే ఉండది అనే విచక్షణ మరిచి కాసులకు కక్కుర్తి పడి అక్రమ బదిలీల చేశారని విమర్శించారు. బదిలీలలో నష్టపోయిన ఉపాధ్యాయురాలికి ప్రత్యేక సమస్యగా భావించి కరీంనగర్ జిల్లాలోని మరో పాఠశాలకు పోస్లింగ్ ఇచ్చి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని టిఎస్ యుటిఎఫ్ తెలిపింది.

## పేదింటి యువతి పెళ్లికి శైలేంధర్‌రెడ్డి చేయూత

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



నిరుపేద కుటుంబంలో జన్మించిన ఓ యువతి వివాహానికి మేమున్నామంటూ బిజెపి నాయకులు డా.శైలేంధర్‌రెడ్డి అండగా నిలిచారు. రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన గౌడ కులానికి చెందిన గరిపెల్లి భూమయ్య-లక్ష్మి దంపతులు నిరుపేదలు. వీరి కుమార్తెకు వివాహం నిశ్చయమవగా తండ్రి తల్లినీడలో బ్రతుకుతున్న నిరుపేద యువతిని పెండ్లి చేసుకోవడానికి కొందరు ఒప్పుకున్నారు. ఈ విషయం తెలిసిన డా.శైలేంధర్‌రెడ్డి పెండ్లిలో లోటు ఉండరాదని భావించి అండగా నిలిచి ఆర్థిక చేయూతను అందించారు. అలాగే గొంతు క్యాన్సర్‌తో బాధపడుతున్న పెండ్లి కూతురు తల్లి చికిత్సకు అయ్యే ఖర్చులను భరిస్తానని డా.శైలేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన దయా గుణాన్ని గుర్తించిన కొత్తపేట గ్రామ ప్రజలు వెన్నోట శైలేంధర్‌రెడ్డి సేవను మెచ్చుకున్నారు.

## విద్యార్ధులకు నైపుణ్య శిక్షణ తరగతులు

*జగిత్యాల,ప్రభాతవార్త :*

స్థానిక ఎన్ఎస్‌వి డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో ప్రస్తుతం సెకండ్ ఇయర్ పూర్తిచేసుకొని ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్ధులకు మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ సెషన్స్ ద్వారా నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టాస్క్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్ధుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలని ఒక సంకల్పంతో ప్రతిరోజు ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఒక విద్యార్థి చదువుతో పాటు ఉద్యోగ సాధనకు కావలసిన మెలకువలపైన ప్రత్యేక శిక్షణ అందిస్తూ కమ్యూనికేషన్స్ స్కిల్స్ టీంవర్క్ లీడర్షిప్ క్వాలిటీస్ పర్సనాలిటీ డెవలప్మెంట్ ఫేస్ టు ఫేస్ ఇంటర్వ్యూస్ లాంటి నైపుణ్యాలను ఒక ప్రత్యేక కార్యక్రమంగా వీరికి అందించడం జరిగింది. గత ఆరు రోజులుగా జరిగిన శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులు



నేర్చుకున్న అనుభవాలను ఎంతో చక్కగా తెలుపుతూ విద్యార్థి దశ అంటే కేవలం చదివే కాదు చదువుతో పాటు సమాజ శ్రేయస్సు కోరే ఒక విద్యార్థిగా వారి తల్లిదండ్రులకు ఒక గౌరవాన్ని తెచ్చే విధంగా ఉండాలని గత ఆరు రోజులుగా నేర్చుకున్న అంశాలను తన నిత్యజీవితంలో పాటిస్తే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఇంత చక్కటి ప్రోగ్రామ్ అందించినందుకు టాస్క్ రిలేషన్షిప్ మేనేజర్ ఐలినేని గంగాప్రసాద్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గోపు మునీందర్‌రెడ్డి, టాస్క్ కో ఆర్డినేటర్ అబ్దుల్ రషీద్, ట్రేనర్స్ శ్రీహరి, ఒమాజీ విద్యార్థినిలు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# టిఎంటిఎ సంఘం పిఆర్టీయు టిఎస్ సంఘంలో విలీనం

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి పేర్కొన్నారు. పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో,ఉపాధ్యాయుల కోసం పిఆర్టీయుటిఎస్ సంఘం చేస్తున్న విశేషమైన పనులను గమనిస్తూ,రాబోయే కాలంలో మోడల్




స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల సాధనకేవలం పిఆర్టీయుటిఎస్ సంఘం వల్లనే సాధ్యం అవుతుందని గ్రహించిన తెలంగాణ మోడల్ టీచర్స్ అసోసియేషన్ (టిఎమ్‌టిఎ) రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్,ప్రధాన కార్యదర్శి రవి పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి,సమక్షంలో టిఎమ్‌టిఎ సంఘాన్ని పిఆర్టీయుటిఎస్ సంఘ ంలో విలీనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకార్‌రావు,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పిఆర్టీయు టిఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనంద్‌రావు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ చైర్‌పర్సన్,

### కమిషనర్‌కు కాంగ్రెస్ కౌన్సిలర్ల వినతి

ధర్మపురి,ప్రభాతవార్త :



స్థానిక మున్సిపల్ పరిధిలో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,మున్సిపల్ కమిషనర్ రమేష్‌లకు వేరువేరుగా కాంగ్రెస్ కౌన్సిలర్లు మంగళవారం వినతిపత్రం అందించారు.వినతిపత్రంలో సమస్యలను పేర్కొంటూ స్థానికంగా కుక్కల బెడదతో పాటు కోతుల బెడద తీవ్రంగా మారిందని అలాగే పశువులు రోడ్లపై సంచరిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు పెడుతున్నాయని పేర్కొన్నారు.నల్లా నీరు ప్రతిరోజు సరఫరా అయ్యే విధంగా చూడాలని,మిషన్ భగీరథ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.పలువాడల్లో వోల్టేజ్‌తో విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నారని,మున్సిపాలిటీలో అదనపు వాటర్ ట్యాంక్ ఉన్నప్పటికీ డాక్టర్ ఇంజన్ లేకపోవడంతో అది నిరుపయోగంగా మారిందని,అలాగే పలువాడల్లో సిసిరోడ్లు,డ్రైనేజి నిర్మాణం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే నూతన గృహ నిర్మాణం కోసం పర్మిషన్ తీసుకోవడానికి మున్సిపల్ కార్యాలయానికి వచ్చే వారి అవసరాలను తొందరగా పరిష్కరించేలా చూడాలని కోరారు.వినతిపత్రం అందించిన వారిలో వేముల నాగలక్ష్మి,జక్కు పద్మ,గరిగె అరుణలు ఉన్నారు.

## గాలివాన భీభత్సానికి విరిగిన వృక్షాలు

### -రోడ్లపై రాకపోకలకు అంతరాయం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని రాఘవపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన గాలివాన భీభత్సానికి వృక్షాలు విరిగి రోడ్లపై పడ్డాయి. కాగా రోడ్లపై విరిగిన చెట్లు పడగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అలాగే గాలి భీభత్సానికి గ్రామంలో కొన్ని చోట్ల పలు ఇళ్ళ రేకులు, తలుపులు ఊడిపోగా గ్రామానికి చెందిన పుప్పాల తుక్కారాం అనే వ్యక్తి ఇంటి పై కప్పు పూర్తిగా లేచిపోయింది. ఇంటి పై కప్పు పూర్తిగా లేచిపోయి నిరాశ్రాయులైన తుక్కారాం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల కోసం అధ్యాపకుల ప్రచారం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :
మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తమ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని తెలుపుతూ మంగళ వారం ఇబ్రహీం పట్నం, మల్లాపూర్ మండల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దోస్త్ ఆడ్మిషన్ల కోసం విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు వెంకయ్య, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## అన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మొబైల్‌కు వచ్చే గుర్తు తెలియని నెంబర్ నుండి వచ్చే ఫోన్ కాల్ పట్ల, లింక్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి మోసాల నుండి తప్పించుకోవాలని మల్లాపూర్ పోలీస్ సిబ్బంది తెలిపారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద యువకులకు, గ్రామస్థులకు అన్‌లైన్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. ఈమేరకు పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ రోజురోజుకు ఎక్కువగా పెరిగిపోతున్న అన్‌లైన్ మోసాల గురించి వివరించారు. ఏదైనా కొత్త నెంబర్, జంక్ కాల్, స్పామ్ కాల్ వస్తే దానికి మీ వివరాలు, ఒటిపిలు తెలుపకూడదని సోషల్ మీడియా యాప్‌లో ఏదైనా కొత్త నెంబర్ నుండి వచ్చిన లింక్‌లను ఒపెన్ చేయవద్దని తెలిపారు. మోసగాళ్ళు వీడియో కాల్స్ చేసి ఫోటోలు తీసి ఫోటో మార్ఫింగ్ చేసి మీ ఫోన్‌లో ఉన్న మీ బంధువులకు, మిత్రులకు పంపుతూ డబ్బులు రాబట్టాలని కుట్రలు చేస్తున్నారాని డబ్బులు పోయినట్లయితే వెంటనే అప్రమత్తమై సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం అందిస్తే డబ్బులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ మధ్య కాలంలో ఇట్టి అన్‌లైన్ మోసాలు చాలా ఎక్కువ అయ్యాయని మోసాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, మండల స్వామి, డబ్బా రమేష్, మాట్ల గంగాధర్, కొప్పెల రాజశేఖర్, శివరాత్రి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన చంద్రసేనయూత్ సభ్యులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని సాధన హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న లహరి అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరమని పెషెంట్ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతున్న విషయం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు ఉదయ్ కుమార్‌ని సంప్రదించగా అక్కడే ఉన్న చంద్రసేన యూత్ సభ్యుడు పుల్లూరి వెంకటేష్ తనది ఏ పాజిటివ్ అని తెలిపి స్వచ్ఛందంగా బ్లడ్ బ్యాంక్‌క్ వెళ్ళి మంగళ వారం రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వెంకటేష్‌ను ట్రస్ట్ సభ్యులు, యూత్ సభ్యులు, పెషెంట్ సభ్యులు, బంధువులు అభినందనలు తెలిపారు.

## ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ధాన్యం లోడ్ చేసుకుని వెళ్తున్న లారీ బోల్తాపడిన సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం కోజన్‌కొత్తూర్ గ్రామ శివారులో యామాపూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యాన్ని లోడ్ చేసుకుని డ్రైవర్ లారీని రివర్స్ తీస్తున్న క్రమంలో ధాన్యం లారీ అదుపుతప్పి కల్వర్టులో బోల్తా పడినట్లు రైతులు తెలిపారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. కాగా ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ ఆదేశానుసారం మెట్‌పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని శాంతి నగర్ కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో సిడిపిఒ తిరుమల దేవి, సూపర్‌వైజర్ శోభ రాణిలు మంగళవారం మొక్కలు నాటారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టారు. భావితరాలకు మొక్కల పెంపకంతో స్వచ్ఛమైన గాలిని అందించ్చవచ్చున్నారు. అలాగే మొక్కల పెంపకంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయమ్మలు, గర్భిణిలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

వెల్గటూర్,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామంలో మంగళవారం వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు ఇంటింటికి తిరుగుతూ 6వ తరగతి నుంచి 10వ తరగతి బడి ఈడు పిల్లలను వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు గ్రామ సర్పంచ్ బాలసాని రవిని కోరారు.డ్రాప్ అవుట్ అయిన పిల్లలను పంపిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రాజమల్లయ్య,ఉపాధ్యాయులు విమల,పర్వీనా,లచ్చయ్య పాల్గొన్నారు.



# కెసిఆర్ పాలనలో పరిశ్రమల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత



మేళ్ళచెరువు జూన్ 6 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ పరిశ్రమ శ్రీనగర్‌కాలనీలోగల కమ్యూనిటీ హాల్‌లో జరిగిన హుజూర్‌నగర్ నియోజకవర్గ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవముల సభలో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, కెసిఆర్ పాలనలో పరిశ్రమల అభివృద్ధికి అనేక రాయితీలు, అనేక సౌకర్యాలు కలి ప్తూ పరి శ్రమలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామనా న్నరు. భారతదేశంలోనే 24 గంటలు నిరంతరం కరెంటు సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని, నిరంతరం 24 గంటల కరెంట్ సరఫరా వలన పరిశ్రమలకు ఉత్పత్తులు పెంచుకునేందుకు చాలా అనుకూలంగా ఉందని, కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్ సౌకర్యాలు కల్పించామని, పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా రోడ్ల సౌకర్యాలు, నీటి సౌకర్యాలు, పరిశ్రమలకు కావలసిన అన్ని రకాల వసతులను, వనరులలను నూటికి నూరుశాతం కల్పిస్తున్నామన్నారు. పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, సిఎస్ఆర్ ఫండ్ ద్వారా స్థానిక గ్రామాలను నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్టాలని, ఇక్కడ పరిశ్రమల సిఎస్ఆర్ ఫండ్ ద్వారా ఇక్కడ గ్రామాలు అభివృద్ధి చెందాలని కోరారు. పరిశ్రమలు అభివృద్ధి చెందేందుకు అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమల సమావేశంలో పాల్గొన్న 14 పరిశ్రమల అధికారులు మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ సరఫరా వలన ఉత్పత్తులు పెరిగాయని, జనరేటర్ ఖరు ్చలు లేకుండా పోయాయని, పరిశ్రమలు అభివృద్ధి చెందాయని, కెసిఆర్, కెటిఆర్ విధానాల వలన పరి శ్రమల భవిష్యత్ ఉన్నతంగా ఉందని అన్నారు. ఈ సభలో స్థానిక సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ తిరుపతయ్య, డిపివో యాదయ్య, మై హోం యూనిట్ ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, రేయిన్ జనరల్ మేనేజర్ గుర్రప్ప, డిజిఎం అంజయ్య, సువర్ణ కీర్తి సిమెంట్ రమేష్‌బాబు, జువారీ షేక్ కరీముల్లా, నాగార్జున సిమెంట్స్ సతీష్‌కుమార్, సాగర్ సిమెంట్స్ సుబ్రమణ్యం, మై హోం జిఎం డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, గుడిపూడి సుధాకర్‌రావుతోపాటు 14 పరిశ్రమలకు చెందిన అధికారులు, కళాకారుల బృందం, మై హోం సిమెంట్ ఉద్యోగులు, కార్మికులు, కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని ఘనంగా సత్కరించారు.

## పారిశ్రామిక అభివృద్ధి శూన్యం ఇక్కడి యువత వలస పోయి పని చూసుకోవాల్సిందే: దైద రవీందర్

నకిరేకల్,జూన్ 06, ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న పారిశ్రామిక అండ్ ఇండస్ట్రీయల్ ఉత్సవాలకు నకిరేకల్ నియోజకవర్గానికి వర్తించదన్నారు. నకిరేకల్ నియోజకవర్గ నేషనల్ హైవేపై విస్తరించి ఉన్నా ఇక్కడ పారిశ్రామిక అభివృద్ధి జరగలేదు. తెలంగాణ రాజధాని హైద్రాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న నకిరేకల్‌కు ఎలాంటి ఇండస్ట్రీ రాదు. నకిరేకల్ నిమ్మ మార్కెట్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పెడతామని దానికి



అతిగతిలేదు. నియోజకవర్గ నిరుద్యోగులకు ఇతర ప్రాంతాలకు వలస పోయి పని చూసుకోవాల్సిన దుస్థితి. అయినా ఇక్కడి పాలకులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నకిరేకల్‌లో పరిశ్రమలు ఏర్పాటుచేసి ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జీ దైద రవీందర్ డిమాండ్ చేశారు.

## రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

చిట్యాల, జూన్ 6 ప్రభాతవార్త



ఒడిశా రాష్ట్రంలో జరిగిన కోరమాండల్ రైలు ప్రమాదంలో మృతి చెందిన ప్రయాణీకుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. ఘోర ప్రమాదంలో వందల మంది చనిపోవడం, వేలాది మంది క్షతగాత్రులు కావడం అత్యంత భాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకోవడంలో లోపం కనబడుతుందని ఆమె విమర్శించారు. మరణించిన, గాయపడిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## అంగన్‌వాడీల్లో ఆట పాటల విద్య

చిట్యాల రూరల్, జూన్ 6 ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు ఆట పాటలతో కూడిన విద్య అందు తుందని సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో హ్యాపీ పేస్కూల్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. రెండేళ్లు దాటిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారులకు విద్యాబుద్ధులు, ఆంగ్ల భోదన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అండాలు, పద్మ, సునీత, ఆయాలు, చిన్నారులు, నాయకులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్‌లు, పాక్షిక గృహాల వేలం

### ఈనెల 10 వరకు భౌతిక వేలం నిర్వహణ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ 5వ విడత వేలంలో భాగంగా ఓపెన్ ప్లాట్‌లు, పాక్షిక నిర్మాణ గృహాలకు రెండవ రోజు వేలం నిర్వహించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన భౌతిక వేలంలో 2ఓపెన్ ప్లాట్‌లు భౌతిక వేలం ద్వారా విక్రయించారు. ఈరెండు ఓపెన్ ప్లాట్‌ల ద్వారా ప్రభుత్వానికి 36లక్షల 66 వేల రూపాయలు ఆదాయం సమకూరునట్లు తెలిపారు. ఈనెల 10వ తేది వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉదయాదిత్య భవన్‌లో రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ ఓపెన్ ప్లాట్‌లకు పాక్షిక, నిర్మాణ గృహాలకు భౌతిక వేలం నిర్వహిస్తారు. ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో గృహనిర్మాణ పిడి రాజ్‌కుమార్, స్వగృహ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సయ్యద్ షఫియోద్దీన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి పాండు, తదితరులు పాల్గొన్నారు.

## డిటీసీని కలిసిన టీఎన్జీవోల సంఘం...

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం జిల్లా అద్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు ,జిల్లానాయకులు కిరణ్‌కమార్ రెడ్డి,వోంటెల రవిందర్ రెడ్డి,ప్రసాద్‌రెడ్డి,గంగారపు రమేష్,మన్నెం సరితా,హర్మిందర్ సింగ్,తిమ్మాపూర్ యూనిట్ అద్యక్షులు పోలు కిషన్,కార్యదర్శి అంబటి నాగరాజు,కోశాదికారి పుప్పాల అశోక్‌రెడ్డి,పత్తెం శ్రీను,క్లాస్‌ఫోర్ జిల్లా అద్యక్షులు రామస్వామీ,తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు సులువైన మార్గం టిఎస్ఐపాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణలో పరిశ్రమలు స్థాపన ఏర్పాటుకు టిఎస్ఐపాస్ ద్వారా దరఖాస్తు చేయడంతో అనుమతులు లభించడం జరుగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సతవాల సందర్భంగా సమీకృత కార్యలయంలో పరిశ్రమలశాఖ అధ్వర్యంలో ప్రగతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ మార్గదర్శనంలో మంత్రి కేటిఆర్‌నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు విరివిరిగా తరలిరావడం జరిగిందన్నారు. చేనేత కార్మికులకు బతుకమ్మ చీరాల ఉత్పత్తితో కార్మికులకు ఉపాది లభించడం జరిగిందన్నారు.టెక్స్‌టైల్స్ కార్పోరేషన్ ద్వారా కార్మికులను సన్మానించారు. దళిత బంధు దేశంలోనే గోప్ప పథకం అన్నారు.దళితుల అభ్యున్నతికి దళితబందు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.నేటి కార్మికులు దళితబంధు ద్వారా యజామనులు కావడం జరిగిందన్నారు. పరిశ్రమలకు బ్యాంక్ రుణాలు సులువైన మార్గంలో మంజురు చేయడం జరిగిందన్నారు . దశాబ్ది ఉత్సవం లోగోను తయరు చేసిన హరిప్రసాద్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు, టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ చైర్మన్ గూడురి ప్రవిణ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, జిల్లా రైతు సమన్వయ సమతి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, సెస్ చైర్మన్ చిక్కల రామారావు, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జౌళిశాఖ ఎడి సాగర్, పరిశ్రమల శాఖ అధికారి ఉపేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు కాదు...ప్రజల కష్టాలను పట్టించుకోండి...

### -బి.జె.పి,మండల అద్యక్షుడు సుగర్తి జగదీశ్వరా చారీ...

తిమ్మాపూర్,ప్రభాత వార్త: ఉత్సవాల పేరిట సంబరాలు జరుపుకుంటున్న బిఆర్ఎస్ నాయకులారా ప్రజల కష్టాలను పట్టించుకోండని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి అద్యక్షులు సుగుర్తి జగధీశ్వరాచారి బిఆర్ఎస్ నాయకులను విమర్శించారు.జాతీయ,రాష్ట్ర పార్టీల సూచన మేరకు జరుగుతున్న మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండలంలోని పార్టీ అనుబంద విభాగాలతో మంగళవారం మల్లాపూర్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అమలుకాని హామీలనిచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కూడా ఎమ్మెల్యే రసమయి స్పందించడం లేదని ప్రజలు తమతో పేర్కోంటున్నారని తెలిపారు.గ్రామాల వారిగా పటిష్టమైన ఓటు బ్యాంకు కలిగిన్నామని త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజెపిని గెలిపించుకుందామని పేర్కోన్నారు.మరో రెండు రోజుల్లో మండలంలో నిర్వహించే కేంద్ర ప్రభుత్వ లబ్దిదారుల సమావేశాన్ని కూడా విజయవంతం చేసేలా మండల నాయకులు కృషి చేయాలనికోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ సభ్యులు బూట్ల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాద్యక్షులు బోనాల మోహన్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్,ఎల్కపల్లి స్వామీ,గడ్డం అరుణ్,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పాశం రాఘవరెడ్డి,బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఒదెలు తదితరలుపాల్గోన్నారు.

# కోరుట్ల గాలివాన భీభత్సం

- మూడు గంటల పాటూ విద్యుత్ అంతరాయం

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలో నిట్ట మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా వాతావరణం చల్లగా మారి పెద్దఎత్తున గాలివాన భీభత్సం ఏర్పడింది. పెద్ద ఎత్తున గాలులు వీయడంతో పట్టణంలోని వేములవాడ ప్రాంతంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గల ప్రాచీన రాగి చెట్టు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై పెద్ద వృక్షం, టీచర్ క్లబ్ రోడ్, కల్లూర్‌రోడ్, ఆనంద్‌నగర్, మెయిన్‌రోడ్‌లో పెద్ద చెట్లు నెలకొరిగింది. విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు విరిగి పడడంతో సుమారు 3గంటల పాటూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆలయంలో రాగిచెట్టు పడడంతో ఆలయ అధ్యక్షుడు నీలి శేఖర్, నిర్వాహకులు శ్రీరాముల అమరేందర్, చెట్లపల్లి ్లసాగర్, పుప్పాల నాగరాజు, దారిశెట్టి అజితేలు తొలగించారు.







# ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ జన్మదిన వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రగతిభవన్‌లో మంగళవారం ఆరేపల్లి మోహన్ కలిసి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరేపల్లి మోహన్‌ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# జర్నలిస్టుల సంక్షేమమే టియూడబ్ల్యూజే లక్ష్యం

- రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా
- త్వరలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా చూస్తాం
- జిల్లా అధ్యక్షులు రాచర్ల లక్ష్మీనారాయణ - ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషిచేస్తా
- వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య

**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణ జర్నలిస్టు సమాజ సంక్షేమమే టీయూడబ్ల్యూజే ప్రధాన లక్ష్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రాచర్ల లక్ష్మీనారాయణ అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల అనుబంధ ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే హెచ్143 సర్వసభ్య సమావేశం మంగళవారం వేములవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చించిన అనంతరం కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. సభ్యుల ఏకాభిప్రాయం మేరకు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, జిల్లా అధ్యక్షులు రాచర్ల లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు మన రాష్ట్రం మన యూనియన్ అనే నినాదంతో మీడియా అకాడమీ చైర్మన్ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో తెలంగాణ జర్నలిస్టుల సమాజానికి ఎనలేని సేవలు అందుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు అందించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అధ్యక్షులుగా కొలిపాక నర్సయ్య(ఇన్‌కేబుల్ ఎండీ), ఉపాధ్యక్షులుగా రేగుల రాంప్రసాద్ (వార్త ఆర్‌సి), ఎండీ అజీం(టీన్యూస్) ప్రధాన కార్యదర్శిగా ఎ.జితేందర్‌రావు(ఆంధ్రప్రభ), కోశాధికారిగా కృష్ణారెడ్డి(విశాలాంధ్ర), సంయుక్త కార్యదర్శిగా పొన్నం శ్రీనివాస్(మన తెలంగాణ)(ఈడీయు) కార్యనిర్వాహక కార్యదర్శిగా కొత్వాల్ శ్రీనివాస్(భారతశక్తి ఆర్‌సి) ప్రచార కార్యదర్శిగా ఎండి రియాజ్(మేహాపరే ఉర్దూ), కార్యవర్గ సభ్యులుగా దుబ్బెట ప్రవీణ్(ఆంధ్రప్రభ), డి.పర్శరాం(తెలంగాణవాణి), జిల్లా రమేష్(ఇన్‌కేబుల్), బండి రజనీకాంత్(ఇన్‌కేబుల్), బూర్ల సందీప్(ప్రజాపోరు ఆర్‌సి), మహమ్మద్ జునెద్(ఆంధ్రప్రభ), కోడం గంగాధర్, న్యాయ సలహాదారులుగా ఎస్‌డి తాహెర్ పాషా(సాక్షి), రాచర్ల రాంప్రసాద్ (రాయలసీమ ఎక్స్‌ప్రెస్), గౌరవ సలహాదారులుగా రాచర్ల లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులుగా ఎండీ లాయక్ పాషా(ఆర్‌సి ఆంధ్రప్రభ) ఎన్నికయ్యారు.



**ఏకగ్రీవానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు**

**అధ్యక్షులు కొలిపాక నర్సయ్య**

తన ఏకగ్రీవానికి సహకరించిన ప్రతిఒక్కరికి రుణపడి ఉంటానని నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య అన్నారు. వేములవాడ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే జర్నలిస్టుల పథకాలకు అందరికీ వచ్చే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్143 ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పరిశ్రమల సహకారంతోనే జిల్లా ప్రగతిబాటలో పయనించగలుగుతుంది

- దేశం నలుమూలల విస్తరించిన కరీంనగర్ గ్రానైట్
- టిఎస్ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపన సులభతరం
- దళితబంధు ద్వారా జిల్లాలో 1000 మంది పారిశ్రామికవేత్తలుగా ఏదిగారు
- రైతుబంధు ద్వారా పెట్టుబడి సహాయం అందించి రైతులకు ప్రోత్సాహం అందించడం వలన రైతు ఆత్మహత్య తగ్గినవి
- కరీంనగర్‌ను మోడల్ జిల్లాగా గుర్తించిన నీతిఅయోగ్
- ఉత్తర తెలంగాణలో మొదటి ఐటి టవర్ కరీంనగర్‌లో ఉంది
- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్ ప్రభాతవార్త:** మారుతున్న సామాజిక, పారిశ్రామిక, ఆర్థిక పోకడలకు తగ్గట్టుగా పరిణితిని సాధిస్తూ ప్రగతిబాటలో పయనించేలా చేయాలంటే ఒక్క ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యపడదని, పరిశ్రమల తోడ్పాటు ఉంటేనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలలో భాగంగా మంగళవారం 4వ రోజు తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమాన్ని గ్రానైట్ అసోసియేషన్, ఐటి టవర్, కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2002లో కరీంనగర్ జిల్లాలో చిన్నగా ప్రారంభమైన గ్రానైట్ వ్యాపారం అంచలంచలుగా ఎదిగి 2023 నాటికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేసే దశకు చేరి, ప్రస్తుతం తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 15వేల నుంచి 20వేల మందికి ఉపాధిని కల్పించగలిగిందని కొనియాడారు. కరీంనగర్‌లో లభించే గ్రానైట్ భారతదేశం నలుమూలల చాలా ప్రదేశాలలో కనిపించిందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం పరిశ్రమను స్థాపించాలంటే అనేక రకాల అనుమతులు పొందాల్సి వచ్చేదని, అనుమతులు పొంది పరిశ్రమను స్థాపించిన ఉత్పత్తి వ్యయం భారం కావడంతో అనేక పరిశ్రమలు ప్రారంభ దశలోనే మూతపడే దుస్థితికి చేరుకునేవన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం టిఎస్ఐపాస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో పరిశ్రమల స్థాపనకు ఆన్లైన్ వేదికగా ఒకేఒక దరఖాస్తు సమర్పించడం ద్వారా అన్ని శాఖల అనుమతులను పొందడం సులభతరమైందని తెలిపారు. అదేవిధంగా పరిశ్రమలు ప్రధానంగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వం సహాయ సహకారాలను అందించడంతో జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ ప్రగతి ప్రస్థానం సాధించిందన్నారు. గ్రానైట్ బ్లాస్టింగ్ తరువాత వెలువడే వేస్టేజిని నిర్మాణ పనుల్లో వినియోగించాలని, ఇప్పటికే పలు నగరాల్లో నిర్మాణాలకు వినియోగించడం జరుగుతుందని, ఆదిశగా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించడానికి గతంలో పర్యటించిన నీతి అయోగ్ బృందం అన్ని వసతులు కలిగిన కరీంనగర్ జిల్లాను మోడల్ జిల్లాగా గుర్తించిందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తున్న గ్రానైట్ వ్యాపారాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు.

అనంతరం ఐటి టవర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, జిల్లాలో ఏర్పాటు చేసిన ఐటి టవర్ వేదికగా కృషి చేసిన టెక్కీలు చాలా మంది ప్రస్తుతం మంచి స్థానాలలో నిలిచారని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా పరిణితి చెందాలన్నారు. కొత్తకొత్త ఆలోచనలతో స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని, మీరు సాధించిన ప్రగతే మీ స్థానాన్ని నిర్ణయిస్తుందని తెలిపారు. కరీంనగర్ ఐటి వేదికగా జిల్లాలో అనిమియా వంటి వాటి గురించి వివరించే మొబైల్ యాప్‌లను సృష్టించి ఎంతోమందికి మహిళకు వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించగలిగామని, అదేవిదంగా వారధి మొబైల్ యాప్ ద్వారా విద్యా, ఉద్యోగ అవకాశాలను గురించి తెలియజేయడంతో పాటు, వాటికి కావలసిన మెటీరియల్‌ను అందించగలిగిందని తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులుగా ఉన్న వారందరూ రేపు ఉద్యోగాలను కల్పించే దిశగా అభివృద్ధి సాధించాలని, మీకందరికి ప్రభుత్వ పరంగా కావాలసిన సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా సహకారాలను అందించిందని, గడిచిన పదేళ్లలో కరీంనగర్ కార్పొరేషన్‌లో ఇన్ ప్రాస్ట్రక్చర్ కొరకు 2500 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఒక్క దళితబంధు కార్యక్రమానికే రూ.2వేలకోట్లను మంజూరు చేసిందని, ప్రతి సంవత్సరం వివిధ పథకాల కొరకు 4 వందల నుండి 5 వందల కోట్లను మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లా ఆవిర్భావానికి పూర్వం, తరువాత అని బేరీజు వేసుకుంటే పరిశ్రమలు స్థాపన జరిగి ఘననీయమైన అభివృద్ధిని సాధించడం జరిగిందన్నారు. చేనేత కార్మికులు కొరకు సహకారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. పారిశ్రామీక అభివృద్ధి దిశగా ఉత్తర తెలంగాణ మొత్తంలో మొదటి ఐటి టవర్ ను కరీంనగర్‌లో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటగా రైతుబంధు, దళితబంధు పథకాలను కరీంనగర్‌లో ప్రవేశపెట్టడం జరిగిందని దళిత బంధు పథకం ద్వారా 1000 మంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని, రైతుబంధు ద్వారా పంట సాగుకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడిసాయాన్ని అందించడంతో రైతు ఆత్మహత్యలు తగిపోయాయని, దళితబంధు పథకాన్ని అమలపై అనుమానాలను రేకెత్తించిన వారిముందే పథకాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి తోడ్పడే పరిశ్రమల స్థాపన టిఎస్ఐపాస్ ద్వారా సులభతరమై పరిశ్రామల స్థాపన, ఆసుపత్రులు, హోటల్ ఇతర వ్యాపారరంగాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైని కలెక్టర్ లేనిన్ వాట్సల్ టొప్పో జడ్పి సీఈఓ ప్రియాంక, కార్మిక శాఖ ఉప కమీషనర్ రమేష్‌బాబు, చేనేత శాఖ సహాయ సంచాలకులు, చేనేత సంఘం అధ్యక్షులు రాంచందర్, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగరావు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# ఎంపి బండి సంజయ్ దాతృత్వం

- ఆంజనేయ స్వామి దేవాలయానికి గ్రానైట్ వితరణ

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పట్టణం 19వ డివిజన్ విజయపురి కాలనీలో గల ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణానికి గ్రానైట్ వితరణ చేశారు. ఇటీవల దేవాలయ కమిటీ ప్రతినిధులు, బిజెపి నాయకుడు పొన్నాల రాము ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను కలిసి దేవాలయ ప్రాంగణంలో గ్రానైట్ వేయించాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. దేవాలయ ప్రాంగణానికి అవసరమైన గ్రానైట్ మొత్తాన్ని ఎంపీ బండి సంజయ్ కుమార్ అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రానైట్ అందించి నందుకు దేవాలయ కమిటీ ప్రతినిధులు, ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చదివించాలి



## - పెద్దపల్లి డీఈవో మాధవి

**పెద్దపల్లి, జూన్ 06 , ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని పెద్దపల్లి డీఇఓ మాధవి కోరారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి,ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.సర్కార్ బడి - అమ్మ బడిలో పిల్లలను చేర్పించండి - వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలోని మూడు ప్రభుత్వ పాఠశాలల పిల్లలు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈవో మాధవి మాట్లాడుతూ కాల్వశ్రీరాంపూర్ మండలంతో పాటు పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకం కింద కోట్లాది రూపాయల వ్యయంతో సకల సౌకర్యాలు కల్పించామని,రంగులు వేయించి పాఠశాలలను అందంగా, ఆకర్షణీయంగా తయారు చేశామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన మెరికల్లాంటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో నాణ్యమైన, శాస్త్రీయ విద్యను పిల్లలకు అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. బైలింగ్వల్ మెథడ్‌లో పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్‌లు,రుచి,శుచికరమైన మధ్యాహ్న భోజనం,రాగి జావ ఉచితంగా అందిస్తున్నామన్నారు. కేజీబీవీల్లో 12వ తరగతి ప్రారంభించామని, పేద కుటుంబాలకు చెందిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సుమారు 7 వందల కోట్ల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతోందని, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులను నియమించి, పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు. కొందరు టీచర్లు,ప్రజాప్రతినిధుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నారని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పిల్లల తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు కోరారు. కాల్వశ్రీరాంపూర్ సర్పంచి ఆడెపు శ్రీదేవి రాజు, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,ఎంపీటీసీ మాదాసి సువర్ణ రామచంద్రం, ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, కాల్వశ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యర్రా రమేష్, కాల్వశ్రీరాంపూర్, ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రేమ, ఈర్ల సమ్మయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎమ్మార్పీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్థులు, పలువురు పాల్గొన్నారు.



# సాగునీటి దినోత్సవం విజయవంతం చేయాలి

## - ఎస్సారెస్పీ డిఈ కవిత

**శంకరపట్నం, ప్రభాత వార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో నేడు సాగునీటి దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎస్సారెస్పీ డిఈ కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ డిఈ కవిత మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తిమ్మాపూర్ మండలం అల్గునూర్‌లో గల శ్రీ లక్ష్మి నరసింహా స్వామి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో సాగునీటి దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ దినోత్సవానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని రైతులు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని, గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తాడికల్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లోని చెరువు కట్టల వద్ద సాగునీటి పండగ, చెరువుల పండుగ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు చెరువుల కట్ట వద్ద హాజరై చెరువుల పండుగ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.




# మానకొండూర్‌లో ఘనంగా ఆరేపల్లి మోహన్ జన్మదిన వేడుకలు





## - ఆరేపల్లి యువసేన ఆధ్వర్యంలో రక్తదానం, అన్నదానం

**మానకొండూర్, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ ప్రభుత్వ విప్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ జన్మదిన వేడుకలు మానకొండూర్ మండల కేంద్రంలో మంగళవారం ఆరేపల్లి యువసేన, అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఆరేపల్లి మోహన్ అభిమానులు రక్తదానం చేపట్టారు. అనంతరం ఆరేపల్లి యువసేన ఆధ్వర్యంలో ఆరేపల్లి మోహన్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రాబోయే రోజుల్లో ప్రజల ఆదరణతో ఉన్నత పదవులు పొందాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. కరీంనగర్‌లోని స్పందన వృద్ధాశ్రమంలో అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ జీవితకాలం ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని, రానున్న రోజుల్లో మానకొండూర్ నియోజకవర్గం ప్రజలు తమపై ఆదర అభిమానాన్ని చూపించాలని కోరారు. ఆరేపల్లి యువసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# వికెపి గనిని సందర్శించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిని మంగళవారం జిఎం ఎ.మనోహర్ సందర్శించారు. గత శుక్రవారం గనిలో జరిగిన ప్రమాద స్థలాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రమాదానికి గల కారణాలను, పరిస్థితులను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఉద్యోగులు గనిలో పని చేసేటప్పుడు పూర్తి రక్షణ చర్యలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్మికులు రక్షణ సూత్రాలు పాటిస్తూ పని చేసేలా చూడాలని అధికారులకు తెలిపారు. ప్రత్యేక భరదత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రక్షన ప్రమాణాలను పాటించి, గనులలో కార్మికులు ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా ఉత్పత్తులు జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఎఎస్ఓ బి.రవీందర్, మేనేజర్ రవి కిరణ్, డివైఎస్ఎస్ఓ ఎండి.అఫ్సర్ పాషా తదితరులున్నారు.



## భారతజాతి ఆత్మగౌరవాన్ని

# కాపాడిన ధీరుడు చత్రపతి శివాజీ

## - బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి



**మంథని - ప్రభాతవార్త:** భారతదేశ ఆత్మగౌరవాన్ని కాపాడిన ధీరునిగా చత్రపతి శివాజీ మహారాజ్ నిలిచిపోయాడని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగిన రోజును హిందూసామ్రాజ్య దినోత్సవంగా నిర్వహించు కుంటున్నారని ఈ సందర్బంగా పట్టణంలోని శివాజీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించాలని శతవిదాలుగా ప్రయత్నించిన మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు చత్రపతి శివాజీ అని ఆయన అన్నారు. భారతదేశ ఆస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని హిందూ సామ్రాజ్యాన్ని కాపాడిన ధీశాలి అని ఆయన కొనియాడారు. శివాజి గెరిల్లా యుద్దాన్ని అనుసరిస్తూ అనేక సంస్థానాలను జయించిన వీరుడని కులమత వర్ణ లింగభేదాలు లేకుండా సమసమాజస్థాపనకు ఎంతగానో కృషిచేశాడని ఆయన అన్నారు. దేశంలో నేడు హిందూ దేవాలయాలు ఉన్నాయంటే శివాజీ పోరాట మటిమతోనే అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ విగ్రహా ప్రతిష్ట కన్వీనర్ చిలువేరి సతీష్, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపలి రమేశ్, నాయకులు కొండపాక సత్యప్రకాశ్, పోతరవేన క్రాంతికుమార్, సబ్బని సంతోష్, భోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్, మధూకర్‌రెడ్డి, ఎడ్ల సాగర్, కాసర్ల సూర్య, బుర్ర రాజు, బొల్లంపల్లి లక్ష్మణ్, పార్వతి విష్ణు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 9న రామగుండంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్

## - జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), జర్మనీ, పోలాండ్, యుకె దేశాలలో పని చేసేందుకు నైపుణ్యం గల అభ్యర్థుల కోసం జూన్ 9న రామగుండం బ్రాహ్మణపల్లిలోని ప్రభుత్వ ఐటిఐలో టామ్ కామ్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నదని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద నమోదు చేయబడిన రిక్రూట్మెంట్ ఏజెన్సీ టామ్ కామ్ అని, దీని ద్వారా తెలంగాణ నుంచి అర్హత, నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగాలు కల్పించేందుకు విదేశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ రిజిస్టర్డ్ ఏజెన్సీలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నదని తెలిపారు. ఆస్ట్రేలియాలో మైనింగ్ ఇండస్ట్రీ ప్లాంట్ మెకానిక్, మెకానికల్ ఫిట్టర్, మెకానికల్ ఇంజనీర్, కన్వేయర్ బెల్ట్, టెక్నిషియన్, ఇతర పరిశ్రమ, సిఎన్‌సి మెషినిస్ట్, వెల్డర్, బాయిలర్ మేకర్, ఫ్యాబ్రికేటర్, యుఎఇలో ఐటివి డ్రైవర్, ఫోర్మెన్ ప్లేటర్, ఫ్యాబ్రికేటర్, ఫోర్మన్ మెషినిస్ట్, ఫోర్మన్ మెకానికల్, సీనియర్ ఫార్మన్ పైప్, ఫోర్మన్ పైప్, వర్క్ ప్రిపరేటర్ స్ట్రక్చరల్, ఫోర్మన్ చుక్కాని అండ్ ప్రొపెల్లర్, సనియర్ ఫోర్మన్ ప్లేటర్ ఫ్యాబ్రికేటర్, పైపిగ్ సూపర్ వైజర్, సీనియర్ ఫర్వైజర్, జర్మనీలో మీట్ ప్రాసెసింగ్, ఫుడ్ రిటైల్ సేల్స్, కన్స్ట్రక్షన్, వేర్‌హౌస్ క్లర్క్, ట్రక్ డ్రైవర్, ఫిట్టర్, టర్నర్ అండ్ సిఎన్‌సి, ఆపరేటర్ పోస్టులకు ఎన్రోల్మెంట్ చేయడం జరుగుతుందని, ముందస్తు అనుభవం అవసరం లేదని, 22 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. అలాగే పోలాండ్‌లో వెల్డర్స్ ఫిట్టర్, యుకోలో జాయినరీ కార్పెంటర్స్ పోస్టులకు గాను ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ రెజ్యూమ్, సంబంధిత డాక్యుమెంట్లతో ఎన్రోల్మెంట్ డ్రైవ్‌కు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని, లేక 9701732697, 7893566493, 8328602231లలో సంప్రదించాలనిఆయన తెలిపారు.

# గిద్దె రాంనర్సయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** జాండీస్ కారణంగా అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సారథి కళాకారుడు గిద్దె రాంనర్సయ్యను మంగళవారం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్‌శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ గారు నిమ్స్ ఆస్పత్రికి వెల్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.రాంనర్సయ్యకు వైద్య ఖర్చుల కోసంకొంత ఆర్థిక సహాయం అందించి అధైర్య పడవద్దు అండాగా నేనున్నా అంటూ భరోసా కల్పించారు.



# రోడ్డు విస్తరణకు సహకరించాలి

### - జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
రోజు రోజుకు పట్టణ జనాభా పెరుగుతున్న దృష్ట్యా రోడ్డు విస్తరణ పనులకు పట్టణ ప్రజలు సహకరించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పట్టణ అభివృద్ధి పెరుగుతున్న జనాభా దృష్ట్యా చౌరస్తా విస్తరణలో భాగంగా కాకతీయ స్కూల్ దగ్గర గల పత్తి మార్కెట్ వెళ్ళే దారి కమాన్ తొలగించి చౌరస్తా విస్తరణకు సహకరించాలని కాకతీయ స్కూల్ అధినేత సుధాకర్ రావు, రూరల్ సిఐ సురేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు లను కోరారు.

**- వరద కాలువ పరిశీలన....**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని నాయిని చెరువు పరిసర ప్రాంతాల్లో డ్రైన్ పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, సాయిని రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పారిశుద్ధ్య వాహనాలు



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఆధునిక పారిశుద్ధ్య వాహనాలను ప్రవేశ పెడుతూ రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగాన్ని పటిష్టం చేస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం కొత్తగా వచ్చిన కాంపాక్టర్ వాహనం, జెట్టింగ్ యంత్రం, చైన్ జెసిబి యంత్రాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. రామగుండం నగరానికి మంజూరైన పట్టణ ప్రగతి నిధులు వెచ్చించి, రూ.1.5కోట్లతో ఈ ఆధునిక వాహనాలు కొనుగోలు చేసి పారిశుద్ధ్య నిర్వహణకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమీషనర్ బి.సుమన్ రావు, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని, బాలరాజ్‌కుమార్, మేకల సదానందం, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు మురళీధర్ రావు, యాకయ్య, పారిశుద్ధ్య తనిఖీ అధికారి శ్యాం, శంకర్ రావు తదితరులున్నారు.

## పేదింటి ఆడబిడ్డకు చేయూత

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల సులోచన కుమార్తె గాజుల శిరీష వివాహానికి కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ఉపఅధ్యక్షులు జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ సోమవారం ఐదువేల రూపాయల చీర పంపించగా కేసీఆర్ సేవాదళ్ సభ్యులు పద్మశాలి కులస్థులు పెళ్లికూతురు కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అడిగిన వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందజేసిన జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళ్ సభ్యులు వెంకటేశ్వర్లు,పద్మశాలి మండల అధ్యక్షులు సబ్బని రాయమలు,ఓడ్నాలు శ్రీనివాస్,గోలి శ్రీకాంత్,శంకర్,కుమార్,రామూర్తి తదితరులు ఉన్నారు.

## పిల్లలకు విటమిన్ ఎ డ్రాప్ ఇవ్వడం ద్వార కంటిచూపు మెరుగు పడుతుంది

### -సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్



**రామగిరి-ప్రభాతవార్త**
పిల్లలకు విటమిన్ ఎ డ్రాప్ ఇవ్వడం ద్వార కంటిచూపు మెరుగుపడుతుందని నాగెపల్లి సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ అన్నారు. 9నెలల నుండి 5సంవత్సరాల పిల్లలకు మంగళవారం రోజున రామగిరి మండలం నాగెపల్లి అంగన్‌వాడి సెంటర్-2 నీలి సుగుణ ఆద్వర్యంలో విటమిన్ ఎ డ్రాప్ మరియు ఐడిసిఎఫ్,ఓఆర్ఎస్ పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల కంటిచూపు మెరుగు పడడానికి,దూర దృష్టికి విటమిన్ ఎ డ్రాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా ఎండలు ఎక్కువగా ఉండడం వలన పిల్లలు అలసిపోకుండా,బాడీ డీహైడ్రేషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం బడిబాట కార్యక్రమం నిర్వహించి బడిఈడు పిల్లలను గుర్తించారు. వారిని అంగన్‌వాడిలో చేరమని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి పిల్లలకు అందిస్తున్న పోషక విలువలతో కూడిన ఆహారం,పాలు,గ్రుడ్లు తదితర పౌష్టిక ఆహారాన్ని చిన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిదంగా నాణ్యమైన విద్య సర్కార్ బడి,అంగన్‌వాడి లోనే అందుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండవెన ఓదెలు యాదవ్,నాయకులు గద్దల శంకర్,ఎమ్ఎల్‌హెచ్‌పి నవ్వశ్రీ,ఆశా వర్కర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో పలు భాధిత కుటుంబాలను పరామర్శ

### -చల్లా నారాయణ రెడ్డి

**రామగిరి-ప్రభాతవార్త**
రామగిరి మండలం లోని కల్వచర్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర్,కాట రవి లు ఇటీవలె అనారోగ్యంతో మరణించగ,అదేవిదంగా ఒర్రె కుమార్ ప్రమాదవశాత్తు కాలు విరిగి తీవ్ర గాయాలు కాగా,లొంక కేసారం గ్రామానికి చెందిన మొసలి రాజయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి మంగళవారం రోజు పరామర్శించారు. ఈ సంధర్భంగా వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలియజేసి మనోధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. వారివెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మోహన్ జన్మదిన వేడుకలు



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
మానకొండూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకలు మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... మానకొండూరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మాజీ సర్పంచ్ రామగిరి రాములు, సముద్రాల సంపత్, పెద్దాపురం రాజు, కనకం కుమార్, ఆరెపల్లి తిరుపతి, చింత రెడ్డి రమణా రెడ్డి, దేవునూరి రాజేందర్, పంజాల స్వామి, మూల సత్యనారాయణ, మల్లేష్ తో పాటు కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ బోనాలు, బతుకమ్మ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### - మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలకు మన ఊరు - మన చెరువు, బతుకమ్మ, బోనాల కార్యక్రమాలపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 8న గురువారం నిర్వహించే బతుకమ్మ, బోనాల కార్యక్రమాలను అధిక సంఖ్యలో సంఘ సభ్యులను, బోనాలతో హాజరుకావాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సీఎల్ ఆర్పీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ పథకాన్ని ఉపయోగించుకోవాలి

### - ఎంపిపి చిలుక రవీందర్

**చొప్పదండి ప్రబాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆరోగ్యంగా ఉండాలని చెపట్టిన ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రతి మహిళ ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని కమ్యూనీటి హెల్త్ సెంటర్‌లో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా శిభిరాన్ని ఆకస్మికంగా తనికి చేసి మాట్లాడారు. మహిళలకు అందుతున్న వైద్య సేవలు వివిధ రకాల పరీక్షలు ల్యాబ్ సౌకర్యం వ్యక్తిగత సౌకర్యాలు స్వయంగా తనికి చేశారు. అనంతరం వైద్యాదికారి రమాదేవి నేతృత్వంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు అందిస్తున్న సేవలను గుర్తించి వైద్యులను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రమాదేవి, డిఆర్‌డిఏ డిపిఎం రాధిక, ఐకెపి ఎపిఎం నర్మద, ఎఎన్ఎంలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, మండల పరిషత్ సిబ్బంది హరికృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# రజక గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి

## -- తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సంపత్ కుమార్

శంకరపట్నం, ప్రభాత వార్త:
తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25న నిర్వహించబోయే రజక గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పూసాల సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంపత్ కుమార్ మాట్లాడుతూ.... నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రజక కుల బాంధవులు ఐక్యమై హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందని, రజకుల హక్కుల సాధన కోసం ప్రతి రజక కుల బాంధవుడు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రజకుల ఆత్మ గౌరవ కోసం నిర్వహించే రజక గర్జన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కుల బాంధవులు తరలి రావాలని కోరారు. ఈనెల 25న కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించబోయే గర్జన కు ముఖ్య అతిథులుగా తెలంగాణ బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, విద్యావేత్తలు హాజరవుతారని వెల్లడించారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

## దమ్మన్నపేటలో బడిబాట

గంభీరావుపేట, ప్రభాతవార్త:
ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే తమ విద్యార్థులను చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు బోయన్నగారి నారాయణ కోరారు. మంగళవారం బడిబాటలో భాగంగా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మనఊరు మనబడిలో భాగంగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాల సదుపాయాలతో బలోపేతం చేస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి తల్లితండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందించడంతో పాటు, పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్నభోజనం అందిస్తున్నట్లు ఇంటింటా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ సిరిగిరి చంద్రమౌళి,



ఎంపీటీసీ కవిత, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వేణు,హనుమంతరెడ్డి,సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాజు, శ్రీధర్, సంపత్‌కుమార్, గోల్కొండ శ్రీధర్ , పాశం భాస్కర్‌లతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తన కొడుకు రాజకీయ భవిష్యత్‌కు నా రాజకీయ గొంతు కోసిన కెసిఆర్

## సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:
తెలంగాణ ఉద్యమంలో అన్ని తానయి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తే తన కొడుకు రాజకీయ భవిష్యత్ కోసం నా రాజకీయ జీవితాన్ని గొంతు కోసిన ఘనత కెసిఆర్‌దని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ అధ్యక్షతన మంగళవారం గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామంలో నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమంలో కెకె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కెసిఆర్ నేటి వరకు ఒక్క హామి అమలు చేయలేదని మండిపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాలని తెలంగాణ ప్రజలను నయ వంచన చేసి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలను అప్పులపాలు చేసి ప్రశ్నించే గొంతులను ఆ ప్రజాస్వామికంగా హింసిస్తున్నారని విమర్శంచారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ప్రభుత్వం ఏర్పాడ్డాక రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 500 రూపాయలకే గ్యాస్



సిలిండర్, నిరుద్యోగ భృతి తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కలను సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియాగాంధీకి కృతజ్ఞతభావంతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ ఖండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు, జిల్లా కార్యదర్శి తిరుపతిగౌడ్, నాయకులు లచ్చయ్య, యదుల్లా, నాగయ్య, రాజయ్య, నిర్మల, ఒరుగంటి నర్సింహులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మినరసింహస్వామి కళ్యాణం

తిప్పర్తి, జూన్ 6, ప్రభాతవార్త:
పానగల్‌లోని శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మినరసింహ స్వామి వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం మంటప పూజలతో ప్రారంభమై స్వామి వారికి మహా కుంభాభిషేకం అలంకారం, బలి నివేదన, పూర్ణాహుతి అనంతరం శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాదాశీర్వచనం, సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు రాపోలు శ్రీనివాస్, తోట రామాంజనేయులు, బూరుగు బాలకిషన్, చొక్కారపు వెంకన్న, మాధవి, పాలాభి విజయమోహన్, మిర్యాల యాదయ్య, మిట్టపల్లి రాజేందర్, వనమా నరసింహ, సాంబశివ, భారతి, ఉమారాణి, సైదులు, దేవేందర్, వాసుదేవ్, శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ కల్యాణమహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. కల్యాణం పురస్కరించుకుని పోచమ్మ, ఎల్లమ్మ బోనాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో జమదాగ్ని ఎల్లమ్మ తల్లికి వివాహం జరిపించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో కల్యాణమహోత్సవంలో పాల్గొని అమ్మవారికి మంగళహారతులు,



ఒడిబియ్యంతో పాటు కట్నకానుకలు సమర్పించారు. కల్యాణంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డితో పాటు నలువురు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.




## ఆడబిడ్డ పెళ్లికి చేయూత -పుస్తెమట్టెలు అంచేస్తున్న బిజెపి

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామానికి చెందిన సాత్రబోయిన రాములు-అంజవ్వ కూతురు శిరీష వివాహనికి తనవంతు సహాయంగా బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ మంగళవారం పుస్తెమట్టెలు, గాజులు, పట్టుచీర అందచేశారు. వివాహానికి పుస్తెమట్టెలు అందచేసి అండగా నిలిచిన శ్రీనివాస్‌కు వధువు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశవరావు, బిజెపి నాయకులు గంట అశోక్, శ్రీనివాస్, కోడె రమేష్, స్వామి, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉచిత బస్‌పాసుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామంలోని వికలాంగులకు ఉచిత బస్‌పాసులను ఏఎంసీ డైరెక్టర్ జంగంపల్లి శేఖర్‌గౌడ్ చేతులమీదుగా మంగళవారం అందచేశారు. దాదాపు వంద మంది వికలాంగుల బస్‌పాసులకు అయ్యే ఖర్చును తానే స్వంతంగా భరించుకుని వారికి అందించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మోతె రాజిరెడ్డి, ప్యాక్స్ వైస్ ఛైర్మన్ రామాంజగౌడ్, ఆర్టీసీ సిబ్బంది జలంధర్‌లతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాగంపేటలో బడిబాట

గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండలం నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తిరిగి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు వివరించారు.



ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఎంసీ ఛైర్మన్ మామిండ్ల రాజు, ఉపాధ్యాయులు భాస్కరాచారి, వెంకటరమణ, శ్రీహరి, తిర్మల్, నారాయణ, లక్ష్మీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సంచార గ్రంథాలయన్ని ప్రారంభించిన జడ్పి చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పుస్తకాలను మంచి స్నేహితులని,పుస్తక జ్ఞానం తరతరాల వారసత్వ సంపద,పరిజ్ఞానాన్ని ప్రసాదిస్తాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. మంగళవారం అబ్బూరి ఛాయదేవి స్మారక సంచార గ్రంథాలయన్ని జెండా ఊపి జడ్పి చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళ హక్కుల కొసం,స్త్రీవాద రచయితలు,ఉద్యమకారులు అభ్యుదయ వాదులు అయినటువంటి అబ్బురి చాయదేవి,ఇతర మహిళ వ్రాసిన గ్రంథాలతో పాటు కేజీటుపిజి వరకు వివిధ రకలైన పుస్తకాలను సంచార గ్రంథాలయంలో లభిస్తాయని అన్నారు. పోటి పరిక్షలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.సఖి కేంద్రం, మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో గ్రామాలలో పాఠశాలలో సంచార గ్రంథాలయం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారి లక్ష్మిరాజం, సఖి కేంద్రం నిర్వహకురలు రోజ, కొనరావుపేట ఎంపిడివో రామకృష్ణ, లీగల్ ఆఫీసర్ అనూష తదితరులు పాల్గొన్నారు.



# జాబ్ మేళాకు విశేష స్పందన



### 700 మందికిపైగా ఉద్యోగులు

సిరిసిల్ల బ్యూరో, జూన్ 06, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వికాస్ డిగ్రీ, పిజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు భారీ స్పందన లబించింది. మంగళవారం సిరిసిల్లలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో సుమారు 2500 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. 55కు పైగా జాతీయ, బహుల జాతీయ ఉద్యోగ కల్పన కంపనీలు మేళాలో పాల్గొని నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఇందులో 700పైగా నిరుద్యోగులకు ఆయా కంపనీల్లో ఉద్యోగాలు పొందారు. ఉద్యోగులు పొందిన వారికి నియమాక పత్రాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సుంకసాల మల్లేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, వికాస్ డిగ్రీ, పిజి కళాశాలల ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్, గుగ్గిళ్ళ జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోడ్రన్ సెలూన్ 40వ వార్షికోత్సవ వేడుకలు




జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని మోడ్రన్ సెలూన్ 40వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, ఆత్మీయులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల క్రితం మోడ్రన్ సెలూన్ ను ఆనాటి జమ్మికుంట సర్పంచ్ ఎర్రం రాజు, కృష్ణం రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. 40 సంవత్సరాల క్రితం నాటి సర్పంచ్ ఎర్రం రాజు కృష్ణం రాజు ప్రారంభించగా నేడు మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు సన్మానించారు. మడిపల్లి గ్రామానికి చెందిన ముత్యాల రాజయ్య అండ్ బ్రదర్స్ గత 40 సంవత్సరాల క్రితం స్వగ్రామాన్ని వదిలి బ్రతుకుదెరువు కోసం నాయి బ్రాహ్మణ వృత్తిని చేపడుతూ తన కుటుంబాన్ని పోషించుకోవడమే కాకుండా వినియోగదారులకు విశేష సేవలందించారు. జమ్మికుంట వచ్చి మోడ్రన్ సెలూన్ పేరుతో ప్రస్థానం మొదలు చేసి అహర్నిశలు కష్టపడుతూ వినియోగదారులకు సేవలందిస్తూ వినియోగదారుల నుండి మన్ననలను పొందారు. 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మోడ్రన్ సెలూన్ నిర్వాహకుడు ముత్యాల రాజయ్య ను పలువురు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, మిత్రులు, అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. రానున్నరోజుల్లో వినియోగదారులకు మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు రాజు, కార్యదర్శి శ్రీనివాస్, నంది అవార్డు గ్రహీత ప్రభు, సీనియర్ జర్నలిస్టు పబ్బు శ్రీనివాస్, మోటార్ ఎలక్ట్రికల్ వైడింగ్ అధ్యక్షులు గుత్తి ప్రతాప్, ఆటో ట్రాలీ యూనియన్ నాయకులు శంకర్, అనిల్, నాని, మీనయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాలోని కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థలో అభివృద్ధిలో భాగంగా కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా అధికారులు మానసికంగా వేధింపులకు గురి చేయడం సరికాదని, బల్దియాలోని కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. రామగుండం నగర పాలక సంస్థలోని సివిల్ కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు అడిగితే అధికారులు స్పందించకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు. పొంతనలేని సమాధానాలు చెబుతూ మానసికంగా వేధింపులకు గురి చేస్తూ నిర్లక్ష్యంగా ఉచిత సలహాలు ఇస్తూ కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. బల్దియాలోని కాంట్రాక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని నమ్ముకొని గత కొన్ని ఏళ్లుగా కాంట్రాక్టు పనులు చేసుకుంటూ వారి కుటుంబాలను పోషించుకుంటున్న తరుణంలో కాంట్రాక్ట్ పనుల కోసం అప్పులు తెచ్చి అన్ని రకాలుగా అభివృద్ధికి సహకరిస్తున్నప్పటికీ వారికి బిల్లులు చెల్లించడంలో అధికార యంత్రాంగం తీవ్రంగా విఫలమైందని, ఇప్పటికైనా రామగుండం నగర పాలక సంస్థ అధికారులు, ఎమ్మెల్యే, మేయర్‌, కమీషనర్ జోక్యం చేసుకొని కాంట్రాక్టర్ల సమస్యను వెనువెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రకాలుగా కాంట్రాక్టర్లు చేస్తున్న ఆందోళనలకు సిపిఐ అండగా ఉంటుందని దినేష్ తెలిపారు.



# సింగరేణి కార్మికుల పక్షపాతి సిఎం కెసిఆర్

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

సకల జనుల సమ్మెతో తెలంగాణోద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులంటే సిఎం కెసిఆర్‌కు అమితమైన ప్రేమాభిమానాలని, సిఎం కెసిఆర్ సింగరేణి కార్మికుల పక్షపాతని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా రామగుండం దశాబ్ది ప్రగతి బాట కార్యక్రమాన్ని సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సింగరేణి కార్మికులను బార్డర్‌లో సైనికులతో పోల్చి, వారికి గౌరవాన్ని ఇస్తున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు సిఎం కెసిఆర్ అనేక హామీలు ఇచ్చి అమలు పరిచారని అన్నారు. ప్రధానంగా వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామకాల ద్వారా అందిస్తున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ మార్గ నిర్దేశంలో సింగరేణి ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక రామగుండం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిషలు కృషి చేశానని, గతంలో జరగని అభివృద్ధిని రామగుండంకు పరిచయం చేశానని, తనకు మరోసారి అవకాశం కల్పిస్తూ ఇంకా అభివృద్ధి చేస్తానని అన్నారు. టిబిజికెఎస్ జిఎం కమిటీ నాయకులు దూడ శేషగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు దాసరి నర్సయ్య, గండ్ర దామోదర్ రావు, కనకం శ్యాం, జావిద్ పాషా, వడ్డపల్లి శంకర్, పుట్ట రమేష్, మండ రమేష్‌తోపాటు నాయకులు, పలువురు కార్పొరేటర్లున్నారు.

# కుడిచెరువు కుంట శిఖంలో అక్రమ కట్టడాలు

### - పట్టించుకోని అధికారులు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని కుడిచెరువు కుంట శిఖంలో పలువురు అక్రమ కట్టడాలు చెపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. కుడిచెరువు కుంటశిఖం చివరకు కొన్ని గృహ నిర్మాణాలు ఉండడంతో ఆ నిర్మాణాలను ఆసరాగా చేసుకుని కొందరూ దర్జాగా కుంట శిఖన్ని కబ్జా చేస్తూ నిర్మాణాలను చేస్తున్నారని పలువురు ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని కుడిచెరువు పూర్తిగా నిండితే భూగర్భ జలాలు పెరిగి పట్టణానికి తాగు సాగునీరు అందిస్తుంది. దర్జాగా అక్రమ కట్టడాలు ఇలాగే కొనసాగితే కుంట శిఖం స్థలం తగ్గి ఇబ్బందులు ఆవుతాయని పలువురు పట్టణ వాసులు అంటున్నారు. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించకుండా కుడిచెరువులోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుని కుంట శిఖం భూమిని కాపాడాలని కోరుతున్నారు.

# మేలు జాతి దూడలను అభివృద్ధి చేసుకోవాలి



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మేలు జాతి దూడలను అభివృద్ధి చేసుకోవాలని కనుకుల, మంచిరామి గ్రామాల గోపాల మిత్ర పర్యవేక్షకులు జాని, శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పశుగణాభివృద్ధి సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులకు ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందని, దీని విలువ 600 రూపాయలుంటుందని అన్నారు. ప్రభుత ం ఈ వీర్యం 250 రూపాయల సబ్సిడీపై రైతులకు ఇస్తోందని, రైతులందరూ దీన్ని సద్వినియోగం చేసుకొని, మేలు జాతి దూడలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి
- బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వివరించాలి
- మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్



చొప్పదండి ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ బాధ్యతయుతంగా పాల్గొని విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో సందర్శించి తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రతిరోజు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని సిసిఇ పద్ధతిలో విద్యబోధన చేస్తూ విద్యార్థుల్లో సామర్థ్యల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ఉచిత పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వేలకు వేలు తల్లిదండ్రులు ఖర్చుపెట్టుకుని కార్పోరేట్ మోజులో పడవద్దని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లల్ని చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. పదవ తరగతి వార్షిక ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని తెలిపారు. బడిబాటలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు.

## పెద్దపల్లి పార్లమెంట్ టిక్కెట్ కాసిపేట లింగన్న కే ఇవ్వాలి



ఓదెల, ప్రభాత వార్త: పెద్దపల్లి పార్లమెంట్ టిక్కెట్ కాసిపేట లింగన్న కే ఇవ్వాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో బిజెపిపార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... 2024లో పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ లింగన్న కి ఇవ్వాలని 1998లో పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి బిజెపి అభ్యర్థిగా కాసిపేట లింగన్న పోటీ చేసి 158979ఓట్లు సాధించారని, ఇప్పుడు 2024 పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపి టికెట్ కాసిపేట లింగన్నకు ఇస్తే తప్పకుండా పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటారని అన్నారు. బిజెపి కి 1998 లో ప్రజలలో ఎక్కువ ఆదరణ లేని రోజుల్లోనే 20 శాతం ఓట్లు సంపాదించిన లింగన్న ఇప్పుడు ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, ప్రధానమంత్రి చేసిన అభివృద్ధి అలాగే లింగన్న పరిచయాలు, ఆయనకున్న చరిష్మా తో గెలుపొందుతారని, పెద్దపల్లి పార్లమెంట్ లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధికంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్నందున మాదిగ సామాజిక వర్గానికి చెందిన కాసిపేట లింగన్నకు ఎంపి టికెట్ ఇవ్వాలని కేంద్ర నాయకత్వాన్ని కోరుతున్నామని, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మా సామాజిక వర్గానికి చెందిన సోగాల కుమార్ కు టిక్కెట్ ఇస్తే 85 ఓట్లు మాత్రమే వచ్చాయి. కావున ఈసారి మాదిగ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు కాసిపేట లింగన్న, పెద్దపల్లి పార్లమెంట్ టిక్కెట్ ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో పుల్లూరి పృథ్వీరాజ్, సిరిసేటి వీరాస్వామి, గంగారపు నరేష్, శ్రీకాంత్, రాచర్ల అంజి, అశోక్, శనిగరపు అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాలు తనిఖీ



చొప్పదండి ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పలు విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్ పిసిలు స్టాక్ రిజిస్టార్లు తనికీ చేసి దుకాణాదారులకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఆహర్నిషలు శ్రమించే రైతుకు అందుబాటులో ఉండి దుకాణాదారులు సేవలను అందించాలని కోరారు.

## మరో సుందర నగరంగా పెద్దపల్లిని తీర్చదిద్దడమే లక్ష్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి



పెద్దపల్లి, ప్రభాతవార్త. రానున్న రోజుల్లో పెద్దపల్లి పట్టణాన్ని మరో సుందర నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి అన్నారు. మంగళవారం పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. 36 అంశాలను కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టగా కౌన్సెల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో పెద్దపల్లి పట్టణాన్ని మరో సుందర నగరంగా తీర్చిదిద్దడానికి 14.63 కోట్ల రూపాయలు కౌన్సెల్ ముందు ప్రవేశ పెట్టగా కౌన్సెలర్లు ఏకగ్రీవంగా ఆమోదించినందుకు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో పెద్దపల్లి పట్టణంలోని నాలుగు వైపులా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కౌన్సెల్ పని చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన్, కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మెనేజర్ శివ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## 6వ వార్డు బిఆర్ఎస్ పార్టీ వార్డు కమిటీల ఎన్నిక



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు లో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డు అధ్యక్షులుగా మార్త స్వరాజ్, ఉప అధ్యక్షులుగా తుమ్మేటి మహేందర్ రెడ్డి, యూత్ కమిటీ అధ్యక్షులుగా ఎండి. ఇమ్రాన్, సోషల్ మీడియా అధ్యక్షులుగా పాత రాజేష్, ఎస్సి సెల్ అధ్యక్షులుగా కుమారస్వామి, మహిళా అధ్యక్షురాలుగా కొడాలి లక్ష్మి, మైనార్టీ అధ్యక్షులు ఎండి. సిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నియామకానికి కృషి చేసిన 6వ వార్డు సభ్యులందరికి 6వ వార్డు బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు కోనారెడ్డి సుధాకర్,ఓదెలు, రాజయ్య, గోపాల్ రెడ్డి లకు ధన్యవాదములు తెలిపారు.

## తాటిచెట్టుపైనుండి పడ్డ గీతాకార్మికున్ని ఆదుకోండి



మంథని రూరల్ - ప్రభాతవార్త మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి చెందిన తాడూరి శంకర్‌గౌడ్ ఇటీవల తాటిచెట్టు పై నుండి పడి తీవ్రగాయాలతో మంచాన పడిపోయాడని అతనికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గౌడ సంఘ ప్రతినిధులు కోరుతున్నారు. తాటిచెట్టు ఎక్కడమే జీవనాధారమైన శంకర్‌గౌడ్‌కు ప్రస్తుతం కదలలేని పరిస్థితిలో ఉండటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడని వారు పేర్కొన్నారు. తీవ్రగాయాలతో ఉన్న శంకర్‌గౌడ్‌కు ఎక్సైజ్‌శాఖ ద్వార సత్వరమే ఆదుకోవాలని వారు కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చెర్పించండి

- మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్



చొప్పదండి ప్రభాతవార్త: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు విద్యాశాఖ చెపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా చొప్పదండిలోని హరికిషన్ ఇప్పనపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, రుక్మాపూర్ ఉన్నత పాఠశాల, రుక్మాపూర్ పిఎస్ చొప్పదండి బిసి కాలనీ, తదితర పాఠశాలల్లో బడి బాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇ.కరుణ, బాలికల ప్రధానోపాధ్యాయురాలు రాధరాణి, రుక్మాపూర్ ప్రధానోపాధ్యాయులు జయరాజ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుషేంద్రమణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయులు రాములు, రబీయా, తిరుపతి, సిఆర్‌పి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలను విజయవంతం చేయండి

సుల్తానాబాద్, ప్రభాతవార్త. నేడు పెద్దపల్లిలోని నందన గార్డెన్‌లో జరిగే తెలంగాణ దశాబ్ది అవతరణ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు, పార్టీ గ్రామ శాఖ, గ్రామ రైతు బంధు కన్వీనర్లకు, పార్టీ అనుబంధ శాఖల అధ్యక్షులకు, రైతులకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా నేడు ఉదయం 10గంటలకు పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో జరిగే సాగునీటి దినోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# ఘనంగా తుర్కపల్లి మండల కేంద్రంలో బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ఐదు సంవత్స రల నుండి బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆలేరు నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం చేయని సేవ అనేకం చేశారని, సుమారు 150పైగా గ్రామాలకు వాటర్ ప్లాంట్లు ఇచ్చారని, ప్రపంచమే బయపడే కరోనా మహమ్మారి టైంలో ప్రతి గ్రామానికి వెళ్లి పౌష్టికాహారం, నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయాలు చేసుకుంటూ నిత్యం ప్రజల మధ్య తిరుగుతున్నడు, ఇంకా అనేక సేవలు చేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు.

**అదేవిధంగా ఘనంగా డీసీసీ ఉపాధ్యక్షుడు ఎలాగల రాజయ్య జన్మదిన వేడుకలు**





అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎలాగల రాజయ్య జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మోహనబాబు, సర్పంచ్ బిచ్చు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి డోంకేనా వెంకటేష్, కార్యదర్శి పవన్‌రాజ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రఘు, మైనార్టీ సెల్ అధ్యక్షులు అసద్ బీగ్, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సరిత, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, టౌన్ అధ్యక్షులు సోమల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్టీ సెల్ బానోత్ వినోద్ నాయక్, మండల నాయకులు మైపాల్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్‌నాయక్, గ్రామ అధ్యక్షులు వల్లపు రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకలు శ్రీశైలం, పసుల సత్యనారాయణ, వెంకటేష్, మహేష్, వినోద్, నరేష్; నర్సిమా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పారిశ్రామిక వేత్తగా గోవిందరావు

**పెన్‌పహాడ్, జూన్ 6, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెదిన కొండమీది గోవిందరావుకు ఉత్తమ పారిశ్రామిక వేత్తగా అవార్డు దక్కింది ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు, అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ పారిశ్రామికవేత్త అవార్డును మంగళవారం అందుకున్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ ద్వారా రైతులకు, ప్రజలకు సేవలు అందిస్తునందుకు గానే ఈ అవార్డు దక్కింది ఈ సందర్భంగా తోటి మిత్రులు, బంధువులు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, గోవిందరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శతకోటి హరే రామ నామ జప భజన

**రాజాపేట ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో పూజ భజన విశేష కార్యక్రమాలకు హాజరవుతున్న చిన్నారులకు దాత నాళ్ల శేఖర్ పద్మ దంపతులు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తూ వారిలో ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తున్నారు. ప్రతి సోమవారం రాత్రిఇ జరిగే శతకోటి హరే రామ నామ జప భజన కార్యక్రమానికి హాజరవుతున్న విద్యార్థులకు వారి చదువుకు అవసరమయ్యే వస్తువులను నాల్ల శేఖర్ దంపతులు ప్రోత్సాహకంగా అందిస్తూ కార్యక్రమానికి హాజరయ్యే పిల్లల సంఖ్యను పెంచుతున్నారు. పెన్నులు, పెన్సిల్, బ్యాగులు, టీ కప్పులు ఇలా అనేక వస్తువులను భజనకు హాజరైన విద్యార్థులకు నల్ల శేఖర్ దంపతులు అందించడం పట్ల నిర్వాహకుల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దీంతో భజనకు హాజరయ్యే విద్యార్థుల సంఖనఓయ వార వారానికి పెరిగిపోతూ వస్తుంది. విద్యార్థులు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పిల్లలతో ఆధ్యాత్మిక, సేవా భావన



పెంపొందడం పట్ల చదువుతోపాటు క్రమశిక్షణ అలవరుతోందని బావి, భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు అందుతాయని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజలకు ఉపయోగ లేని డ్రైనేజీ నిర్మాణం

**పెన్‌పహాడ్, జూన్ 6, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని లింగాల గ్రామంలో ప్రధాన రహదారి వెట ఉపాది హామీ నిధులు పది లక్షలతో ఇటీవల నిర్మించిన డ్రైనేజీ ప్రజలకు ఉపయోగం లేకుండా ఉందని కాంగ్రెస్ మండల నాయకులు దొంగరి గోపి ఆరోపించారు. మంగళవారం మండలంలోని లింగాల గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు. డ్రైనేజీ లెవెల్ లేకుండా అడ్డదిడ్డంగా నిర్మించడతో పాటు వరద ఉధృతి తగిన విధంగా నిర్మించకుండా మధ్యలోనే డెడ్ యండ్‌తో ముగించారని తెలిపారు. ఈ డ్రైనేజీ నిర్మాణాన్ని సంబంధిత అధికారులు, నాయకులు పట్టించుకోకపోవడ విడ్డురంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అదికారులు, నాయకులు స్పందించి డ్రైనేజీని పరిశీలించి వరద వచ్చినప్పుడు వాటర్ పంపింగ్ చేసి బయటకు పంపెలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# కారు, టీవీఎస్ వాహనం ఢీ -ఇద్దరు మృతి, కారు దగ్ధం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

కారు, టీవీఎస్ వాహనాన్ని ఢీ కొట్టడంతో ఇద్దరు మృతి, కారు, టీవీఎస్ వాహనం రెండు దగ్ధమైన సంఘటన తుర్కపల్లి మండల వెంకటాపూర్ గ్రామశివారులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజాపేట మండలం నమిలే గ్రామానికి చెందిన భువనగిరి మైసయ్య, ఎర్ర శంకరయ్య ఇద్దరు టీవీఎస్ వాహనంపై నమిలి నుండి వెంకటాపూర్ గ్రామానికి వస్తుండగా అదే సమయంలో హైదరాబాదు నుండి యాదగిరిగుట్టకు వెళ్తున్న ఎర్టిగా కారు ఢీ కొట్టడంతో భువనగిరి మైసయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయలైన ఎర్ర శంకరయ్యను భువనగిరి ఆసుపత్రికి తరలించి వైద్యం అందించే సమయంలో మృతి






చెందాడు. కారు, టీవీఎస్ వాహనం ఢీకొట్టడంతో కారు, టీవీఎస్ వాహనం రెండు పూర్తిగా చెలరేగి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలిసిన ఫైర్ ఇంజన్ వాహనం మంటలు అరిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాఘువేందర్ గౌడ్ తెలిపారు.

# బిఆర్ఎస్ సభ్యత భీమా చెక్కు అందజేత

**వలిగొండ ప్రభాతవార్త:**



మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన కోమటిరెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయపడి మృతి చెందడం జరిగింది. సైదిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొంది ఉడడంతో పార్టీ సభ్యత భీమా నుండి మంజూరి అయిన రూ. 2లక్షల చెక్కును మంగళవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి, బీఆర్ఎస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, గంగారం రమేష్, పోలేపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా చెరువు పండుగను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ఊరూరా చెరువు పండుగను విజయవంతం చేయాలి మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి జినుకుల శ్యాంసుందర్ రోరారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఊరూరా చెరువు పండుగల నిర్వహణకు ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదీన ప్రతి గ్రామంలో చెరువు పండుగను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానే ఉమాదేవి, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు,పాల్గొన్నారు.

# ఘనంగా ఇంజ నరసయ్య 14వ వర్ధంతి

**రాజాపేట ప్రభాతవార్త:**



మండంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ నరసయ్య 14వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెద్ద కుమారుడు ఎంఈఎఫ్ రాజాపేట మండల కన్వీనర్ ఇంజ మహేష్ రాజాపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్‌కుమార్, తాళ్లపల్లి రాజ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిని దుర్గేశ్వరి, ఎస్ఐ రాఘువేందర్ గౌడ్ తెలిపారు. మంగళవారం వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని మణికంఠ విత్తనాల షాపులకు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలను, ప్యాకింగ్ లేని లూజు విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం రికార్డులను, సీడ్స్‌ను పరిశీలించారు.

# పసిపాపలా సాదాల్సిందే



చండూరు/గట్టుప్పల,6జూన్,ప్రభాతవార్త: గట్టుప్పలకు చెందిన శాంతి దయనీయ పరిస్థితి ఎవరికైనా కంట తడిపెట్టిస్తుంది. ఆ గ్రామానికి చెందిన సామల అంజయ్యకు ముగ్గురు కుమార్తెలు. వారిలో పెద్ద కుమార్తె శాంతి , డిఎస్సీ,బిఈడి పూర్తి చేసింది.చేనేత వృత్తి చేసుకునే అంజయ్య తన కుమార్తెల వివాహం చేసి అత్తవారింళ్లకు పంపించాడు.పదహారేళ్ల క్రితం వివాహమైన పెద్ద కుమార్తె శాంతికి రెండేళ్లకే పాప జన్మించింది.ఆ తరువాత ఆమె ఆరోగ్యంలో అనూహ్య మార్పు వచ్చింది. ఇంటి మెట్లు ఎక్కలేని విదంగా కాళ్లు చచ్చుబడిపోయాయి.క్రమంగా శరీరమంతా శక్తి లేకుండా అవడంతో వైద్యులను సంప్రదించారు. వారు పరీక్షించి కండరాల క్షీణత వ్యాధిగా నిర్ధారించారు. ఈ వ్యాధికి మందులేదు అని చెప్పడంతో నాలుగేళ్లక్రితం పుట్టింటికి చేరింది. తల్లి ఆమెకు సపర్యలు చేస్తుండగా, ఆమెను విధి చిన్నచూపు చూసింది. రెండేళ్లక్రితం తల్లికి కరోనా సోకి నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. భర్తకు దూరమై, తల్లి మరణించి కుమిలిపోతున్న శాంతికి వృద్ధాప్యంలో ఉన్న తండ్రి ఆసరాగా నిలిచాడు. తల్లి తండ్రి తానేఅయి శాంతిని కంటికిరెప్పలా కాపాడుకుంటున్నాడు.వృద్ధాప్యంతో ఉన్న అంజయ్య కన్నతల్లిని, కన్నబిడ్డనను పోషించలేక పేదరికంతో ఇబ్బందులు పడుతున్నాడు. హైద్రాబాద్‌కు చెందిన వి2 హెల్ప్‌యు సేవా సంస్థ వ్యవస్థాపకుడు కర్నాటి శ్రవణ్‌కుమార్ వారి దయనీయ పరిస్థితి తెలుసుకుని స్పందించారు. మంగళవారం గట్టుప్పల్‌లో శాంతిని పరామర్శించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నందున ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని స్వయం ఉపాధి చేసుకునేలా ప్రోత్సహించి లాప్‌టాప్ అందజేస్తానని ప్రకటించారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 6 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్య లు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 301వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వ పరిపాలన దిశగా పరిపసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం 301వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజలా సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు నర్సాపురం గ్రామ నివాసులు రమిడి మొహనెవరెడ్డి, నిలా బాలయ్య, ఐరేణి రాజు, నాలపక కర్నాకర్, అమరెందర్, చల్లురిచిన్న పోచయ్య, గంధమల్ల వెంకటేశం, కలకుట్ల కొమురయ్య, కటకం నగేష్, కటకం శివ, కొండం నర్సింహులు, కలకుంట్ల వెంకటేశం, కటకం ప్రశాంత్, కటకం గణేష్, బల్ల నరహరి, గణపురం నర్సింహులు, శ్యామల పరమేష్, గొర్రెంకల సత్యనారాయణ, లెల్లెపటి పాపిరెడ్డి, ఎండి.హుసేన్, చెన్న అమర్, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండలం ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాలలో జెఎసి నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి పారిశ్రామిక రంగాలు రెండు కళ్ళు లాంటివి

### -శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ క్రై, జూన్ 6 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందిందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతవరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్‌హాల్‌లో మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం రెండు కళ్లులాంటివి అన్నారు. దేశానికి దిక్సూచిగా తెలంగాణలోని పారిశ్రామిక రంగం నిలిచిందన్నారు. ప్రపంచంలోనే పేరు గాంచిన పలు



కంపెనీలు హైద్రాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కెసిఅర్ నాయకత్వంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మంత్రి కెటిఅర్ నిరంతరం కృషి చేస్తున్నారని, విరామం లేకుండా నిత్యం పరిశ్రమల ఏర్పాటుకు కంపెనీలో సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు.మిర్యాలగూడనియోజకవర్గంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావును గెలిపించాలని గుత్తా కోరారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో 9ఏళ్లలో రాష్ట్రానికి 23వేల పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు 17 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇండస్ట్రీయల్ పార్క్ కోసం 45 ఎకరాల 30 గుంటల భూమిని వెంకటాద్రిపాలెంలో సేకరించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 26 ఎకరాల 24 గుంటల స్థలాన్ని ప్లాట్లు ఏరియాగా అభివృద్ధి చేసి 100 ప్లాట్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, అగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి , జెడ్‌పిఫ్లోర్‌లీడర్ రాంరెడ్డి, జిల్లా కోఅప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, డిఎఓ రాధ, మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), గుడిపాటి శ్రీనివాస్, గార్లపాటి మల్లయ్య, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఇండియన్ సిమెంట్స్ హెచ్‌అర్ మేనేజర్ జగన్‌మోహన్‌రెడ్డి, బిఅర్‌ఎస్ నాయకులు నాగార్జునాచారి, పూనాటి లక్ష్మినారాయణ, గుడిపాటి సైదులుబాబు, సాధినేని శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి

### -సోషల్ మీడియా ద్వారా కేంద్రం చేసిన అభివృద్ధిని వివరించండి

### -బిజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ భారతిబెన్‌ధీరుభాయ్‌సియాల్



భువనగిరి, ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన వివరాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పార్టీ కార్యకర్తలకు బిజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ భారతిబెన్ ధీరుభాయ్ సియాల్ పిలుపునిచ్చారు. మహాజన్ సంపర్క్ అలియాస్ కార్యక్రమంలో భాగంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బిజేపీ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం మంగళవారం భువనగిరి పట్టణంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ .. దేశంలో 56 ఏళ్ళలో జరగని అభివృద్ధి ప్రధానం నరేంద్రమోడీ తొమ్మిదేళ్ళ పాలనలో జరిగిందని తెలిపారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచంలోనే అగ్రగామిలో ఉంచారని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం చేసిన తొమ్మిదేళ్ళ అభివృద్ధిని సోషల్ మీడియాలో కార్యకర్తలు వాట్స్‌యాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. తెలంగాణలో బిజేపీ ప్రభుత్వం రావాలంటే సోషల్ మీడియా కార్యకర్తలు బాగా కష్టపడాలని కేంద్ర సంక్షేమ పథకాలతో ప్రజలకు మంచిని వివరిస్తూ పోస్టులు పెట్టాలన్నారు. నరేంద్ర మోడీ అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, వాటిని గడపగడపకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్న నేపథ్యంలో 16లక్షల మంది కార్యకర్తలు ఆ పనిలో నిమగ్నమై ఉన్నారని భారతిబెన్ ధీరుబాయ్ అన్నారు. భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా వివేకానందుడు కన్న కలలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఎందరో మహావీరులు స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నామని అన్నారు. సుభాష్‌చంద్రబోస్ వల్లభాయ్ పటేల్ లాటి నాయకులను గుర్తు చేసుకోవడంలో భారత్ ఆజాద్‌కు అమృత్ మహోత్సవములు విగ్రహాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలు సైతం ఆర్థికంగా దెబ్బతిన్నాయని, ఒక మన దేశం మాత్రమే ఆర్థికంగా నిలదుకోగలుగుతుందని అన్నారు. ప్రపంచ దేశాలన్ని భారత వైపు చూస్తున్నాయని, ఏ దేశం కూడా మన వైపు కన్నెత్తి చూడడానికి ధైర్యం సాహసించలేకపోతున్నారని, ఇది నరేంద్ర మోడీ నాయకత్వ గొప్పదనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ జిల్లా అధ్యక్షులు పీ.వీ.శ్యాంసుందర్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీనయర్ నాయకులు పోతంశెట్టి రవీందర్, నార్ల నర్సింహారావు, పాశం భాస్కర్, పడమటి, జగన్మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

# దళిత బంధు పథకంతో విజయం సాధించిన యువకుడికి ప్రశంసల జల్లు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నింపిందని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. దళిత బంధు పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయలతో జమ్మికుంట పట్టణానికి చెందిన మంద వేణు వికె ఫ్లెక్సీ ప్రింటింగ్ నెలకొల్పి తాను ఉపాధి పొందుతూ మరో నలుగురికి ఉపాధి కల్పిస్తూ సక్సెస్ బాటలో ప్రయాణించడం శుభసూచకమని కలెక్టర్ ప్రశంసించినట్లు మంద వేణు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం దళిత బంధు సక్సెస్ మీట్‌లో భాగంగా దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందుతున్న పలువురికి కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో వారిని అభినందించి ప్రోత్సహించారు. అనంతరం మంద వేణు మాట్లాడుతూ..... దళిత బంధు పథకం ద్వారా సిఎం కేసీఆర్ మంజూరు చేసిన నిధులతో పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా వికె ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ ను ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతున్నానని ఆయన అన్నారు. దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో వెలుగులు



నింపింది అనేది అక్షర సత్యం అని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థితికి ఎదగడానికి ప్రయత్నం చేస్తానని నాకు సహకరిస్తున్న నా కస్టమర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రూప్స్ ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో నిర్వహించే గ్రూప్ 1 పరీక్ష ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ చాంబర్ లో నిర్వహించిన సమావేశంలో గ్రూప్ 1 పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 17 కేంద్రాల్లో 4 వేల 261 మంది అభ్యర్థులు గ్రూప్ 1 ప్రిలిమ్స్ రాయబోతున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు త్రాగు నీటి సదుపాయం,సిసి కెమెరాలు, లైటింగ్, సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. అభ్యర్థులు విధిగా తమతో హాల్ టికెట్ తెచ్చుకోవాలని,సెల్ ఫోన్ ఎటువంటి ఎలక్ట్రిక్ పరికరాలను అనుమతించబడదని తెలిపారు. ఉదయం 8.30గంటల నుండి 10.15 గంటల వరకు కేంద్రాలల్లోకి అనుమతించడం జరుగుతుందని అన్నారు. తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్ష హాలులోకి అనుమతించబడదని తెలిపారు. అభ్యర్థులకు ఏవైన సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9398684240 ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా ధికారి రమేష్, ఉద్యా నవన అధికారి జ్యోతి, వ్యవసాయ అధికారి భాస్కర్, మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, చీఫ్ సూపరిండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ సిబ్బందికి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలోని పోలీస్ శాఖలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోబడుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో సిబ్బందికి జంగిల్ ప్యాచ్ డ్రెస్‌లు,యూనిఫామ్ క్లాత్,షూను జిల్లా ఎస్పి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపులు యోగ క్లాస్‌లు నిర్వహిస్తున్నమని తెలిపారు. విధి నిర్వహణతో పాటు ఆరోగ్యన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి రోజు వ్యాయమాలు,యోగ ను దిన చర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. బందోబస్తులు నిర్వహించే సమయంలో అప్రమతంగా ఉంటు విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో పని చేస్తున్న 200 మంది హోంగార్డ్స్ సిబ్బందికి, 26 మంది డిస్ట్రిక్ గార్డ్ సిబ్బందికి దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ యాదగిరి,డిస్ట్రిక్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్పోరేట్ దీటుగా ప్రభుత్వ పాఠశాలల బోధన

**- జిల్లా విద్యాధికారి రమేష్**




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల మౌళిక వసతుల కల్పనతో పాటు మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి రమేష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల నేహ్రూనగర్ ప్రభుత్వ పాఠశాల లో బడిబాట కార్యక్రమంలో డిఈఓ రమేష్ విద్యార్థితుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల వసతులను వివరించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉండే ప్రత్యేకతలు గురించి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ దీటుగా విద్యా బోధన అందించడం జరుగుతుందని అన్నారు.మధ్యాహ్నం భోజనం, ఉచిత నోట్స్ బుక్స్, దుస్తులు, ఉదయం రాగిజావ, అల్పాహారం అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రెడ్డి నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు అనురాధ, గణేష్,నరేష్, లావాణ్య, అక్షిత, కావ్యా, అన్నల్ దాస్ శ్రీనివాస్, పోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల విదేశి పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని,2 దేశాల్లో 10 సెక్టార్లలో భారీ పెట్టుబడులు సాధించి,యువత కోసం సమీప భవిష్యత్తులో 42 వేల ఉద్యోగాలను సృష్టించి వారని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికి,శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.




# వెనుకబడిన తరగతులకు చెందిన కులవృత్తిదారులు సబ్సిడికు దరఖాస్తు చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా వెనుకబడిన వర్గాలకు చెందిన కుల వృత్తిదారులకు సబ్సిడి రుణం రూ.లక్ష పొందటకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతులకు చెందిన కులవృత్తిదారులు తమ యొక్క దరఖాస్తులను జూన్ 20,2023 వరకు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆన్లైన్ చేసుకోవడానికి కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయం, ఆధార్‌కార్డు, ఆహార భద్రత కార్డు, పాస్ ఫోర్ట్ సైజు ఫోటో కావలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.







